ANDHRA BHOOMI SECUNDERABAD Phone No. 74003

ఉదయం ★★ Regd: A 394.

ఆంధ్రభూమి

ఎడిటర్ గోరాశాస్త్రి

ఆంధ్ర భూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 23-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-20
నెలకు	రు. 2-85	రు. 2-50

ఆంధ్ర భూమి ప్రకటన రేట్లు

క్యాబినెట్ 99 అం॥ వరకు	
కంట్రాక్టు కాలం అం॥ 18	6-00
100 అం 12 నెలలు	3-00
కంపెనీలు పెండరు కోరు నోటీసులు	6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	4-00

సంపుటి 2 సంచిక 141 ★ సికిందరాబాద్ 5.3.1962 సోమవారం ★ 4 పేజీలు 7 నయాపైసలు

Dept of Public Relation, Hyd A P

110277

సోషలిజానికై సాగే సమరంలో మీనన్ ఎన్నిక తొలి విజయం

విజేతలైన కాంగ్రెస్ అభ్యర్థుల సన్మానసభలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్ఘాటన

బొంబాయి, మార్చి 4

ఉత్తర బొంబాయి నియోజకవర్గం నుంచి లోక్‌సభకు కేంద్ర రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ ఎన్నిక, దేశంలో సోషలిస్టు వ్యవస్థ స్థాపనకై జరుగుతున్న సమయంలో "తొలివిజయం" అని మహారాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడిక్కడ ఉద్ఘాటించారు.

బొంబాయి నగర నియోజకవర్గాల నుంచి ఎన్నికైన కాంగ్రెస్ అభ్యర్థులను సన్మానించే నిమిత్తం నేడు బొవాతిలో పి.సి.సి. ఏర్పాటుచేసిన బ్రహ్మాండమైన బహిరంగసభలో ప్రసంగిస్తూ "మన ప్రాతిపదిక సిద్ధాంతాలను ప్రతిఘటించే నిమిత్తం అభివృద్ధి నిరోధక శక్తులన్నీ చేతులుకలిపిన కారణమువల్లనే "ఉత్తర బొంబాయి నియోజకర్గవంలో ఎన్నికలకు అంతగా ప్రాధాన్యత వచ్చిందని ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చవాన్ అన్నారు.

దారిద్ర్యం లేమి అనే వాటిని పూర్తిగా నిర్మూలించనిదే ఈ సమరం ఆగ జాలదనీ, అందుచేతనే ఈపోరాటం అయిపోలేదనీ శ్రీ చవాన్ ప్రజలకు హెచ్చరిక చేసారు. దేశం మొత్తంమీద ఎన్నికల ఫలితాలతో పోల్చి చూచినప్పుడు మన రాష్ట్ర ప్రాంతం పరిస్థితిలో సంతృప్తికరంగా ఉన్నదని విచ్చిన కరళకులు కూడలి అయిన ద్రవిడము నేత్రకజగానికి దక్షిణంలో హెచ్చుగా స్థానాలు లభించటం, ఉత్తర ప్రాంతంలో మతోన్మాద పార్టీ అయిన జనసంఘం లలవ తరంగా రూపొందుటం అందోళన కలిగిస్తున్నాయనీ శ్రీ చవాన్ అన్నారు.

మహారాష్ట్రంలో అన్ని రకాల మతోన్మాద, విచ్చిన కరళశక్తులు పూర్తిగా తుడిచి పెట్టబడటం. అక్కడి ఓటర్ల రాజకీయ చైతన్యానికి తార్కాణమని శ్రీ చవాన్ అన్నారు.

శ్రీ మీనన్ ప్రసంగం

లక్షలాది ప్రజలు పాల్గొన్నప్పటికీ అధిక సంఖ్యలో దౌర్జన్య సంఘటనలు జరగక పోవట మనేది. ప్రజలలో రాజకీయ నవచైతన్యాన్ని వ్యక్తం చేస్తున్నదని కేంద్ర రక్షణ మంత్రి శ్రీకృష్ణ మీనన్ సభలో ప్రసంగిస్తూ అన్నారు.

ఎన్నికలలో ప్రజల ప్రివర్తనాసరళి ఎంతో అభివృద్ధిచెందిన దేశాలకు సైతం పేరు ప్రతిష్ఠలను ఇనుమడింపచేయగల దని శ్రీ మీనన్ అన్నారు.

ప్రభుత్వ విధానాలను వివరిస్తూ పార్టీ విధానాలను కాక జాతీయవిధానాలను కాంగ్రెసుప్రజలకు నివేదించినదనీ సోషలిజందేశీయ వ్యవహారాలను శాంతి చాటస్థాయిలు అంతర్జాతీయ రంగంలోనూ ఈ విధానాలకు ప్రాతిపదిక అని శ్రీ మీనన్ పేర్కొన్నారు.

ప్రణాళికలను, విదేశాంగ విధానాన్ని పార్లమెంటు పటా కనీసం మూడు పార్టులు అయినా ఆమోదిస్తూనే ఉన్నదనీ, అందుచేతనే కాంగ్రెస్ కేవలం ఒక పార్టీ మాత్రమే కాదనీ, అది "ఒక జాతీయ ఉద్యమం" అని శ్రీమీనన్ వివరించారు.

రాజకీయ స్వాతంత్ర్యాన్ని ప్రజలకు అనుభవైక వేద్యం చేయటానికి ఏకైక మార్గ మైనందువల్లనే కాంగ్రెస్ సోషలిస్టు విధానాన్ని స్వీకరించిందనీ, దేశశిరిసంపదలలో ప్రజల భాగస్వామ్యమే వారిని మాతృభూమి రక్షణోన్ముఖులు చేయగలదనీ, దేశం తమది అనే భావం వారిలో కల్గించటానికి అది ఒక్కటే శరణ్యమనీ శ్రీ మీనన్ అన్నారు.

ఓటర్లకు శ్రీ పాటిల్ అభినందనలు

వ్యక్తిగత వైషమ్యాలకు, దుష్ప్రచారాలకు చెవి ఒగ్గక రాజకీయ జిజ్ఞాసను వ్యక్తం చేసినందు కై ప్రజల కేంద్ర ఆహార మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ అభినందించారు.

అగ్నిప్రమాదాల నివారణవారోత్సవం

నగరంలో నేడే ప్రారంభం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 4

ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక దళం వారు ఆరవ అఖిల భారత అగ్ని నివారణ వారోత్సవాలు రేపటినుంచి జరుపుతున్నారు

ఈ సందర్భంలో రేపు ఎనిమిది గంటలకు ప్రారంభం కానున్న ఊరేగింపులో నగరంలో అన్ని అగ్నిమాపక దళాలతో పాటు సైనిక, పోలీసు, వైమానిక, రైల్వే అగ్నిమాపక దళాలు కూడా పాల్గొంటాయి.

మొగలపురా ఫైర్ స్టేషన్ నుండి ప్రారంభమయి దారుస్సలామ్ వరకు వెళ్ళే ఈ ఊరేగింపు చార్‌మినార్, పత్తర్ ఘట్టీ,నయాపూల్, గౌలిగూడా సుల్తాన్‌బజార్, ప్రభాత్ టాకీస్, కాచీగూడ రైల్వేస్టేషన్, బర్కత్‌పురా, లింగంపల్లి రోడ్, ముషీరాబాద్ చౌరస్తా చిక్కడపల్లి, పార్లిగాటూట్స్, నికింద్రాబాదు బోట్ క్లబ్ కర్బలా మైదాన్, జెమ్స్‌స్ట్రీట్ రాంగోపాల్ విగ్రహం, రేస్‌కోర్స్, పోలీస్ లైన్స్, బేగంపేట పబ్లిక్ స్కూల్ రైల్వే స్టేషన్ గిర్నీ ల్యాండ్స్, పంజాగుట్ట యశ్వంతమంజిల్, ఖైరతాబాదు, యంప్లాయిమెంట్ ఆఫీసు, పిక్చర్ హౌస్, పాలిటెక్నిక్ కాలేజ్, సరోజినీదేవి హాస్పిటల్, హుమాయున్ నగర్, ఆసిఫ్ నగర్, నోబుల్ టాకీస్, సీతారాం బాగ్‌ల మండి వెళ్తుంది.

సాయంత్రం 4-30గంటలకు మొగలపురా ఫైర్ స్టేషన్ వద్ద అగ్నిమాపక ప్రదర్శన వార్తా చిత్ర ప్రదర్శన, ప్రచార కార్యక్రమాలు ఉంటవి.

అగ్ని నివారణను గురించిన ఒక ప్రసంగాన్ని ఆకాశవాణి హైదరాబాదు సాయంత్రం 7-15 గంటలకు ఉర్దూలో ప్రసార చేస్తుంది.

పాట్నా మైజరీలో డబ్బు గల్లంతు

ఇంతవరకు 12 మంది అరెస్టు

పాట్నా, మార్చి 4

పాట్నా సచివాలయ ఖజానా బిల్లులపై దొంగ సంతకాలు చేసి 3 లక్షల 60 వేల రూపాయలను అపహరించిన కేసుకు సంబంధించి ఇంతవరకు 12 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

ఈ కేసుకు సంబంధించి తీవ్రంగా దర్యాప్తు జరుగుతున్నట్లు పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్ శ్రీ ఎస్. పి. వర్మ తెలిపారు. దొంగ సంతకాలపై తీసుకవెళ్ళిన మొత్తంలో సగం పైగా పోలీసులు స్వాధీనం చేసుకున్నారనికూడా ఆయన అన్నారు.

గతనెల 17వ తేదీన 23 వేల రూపాయలను బిల్లులపై దొంగసంతకాలు చేసి తీసుక వెళ్ళారు. ఈ కేసుకు సంబంధించిన మరో ముగ్గురి ఆచూకీ తెలియడం లేదనీ, వారికోసం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని ఆయన తెలిపారు.

బిల్లులపై దొంగ సంతకాలు చేసి బొమ్మితీసుకపోవడం1957సంవత్సరంలో ప్రారంభమైందని ఆయన విలేకరులకు తెలిపారు. కాని వివరాలను మాత్రం ఇవ్వడానికి ఆయన నిరాకరించారు.

గౌహతి మార్చి 4

అస్సాంలో ఎన్నికలలో పోటీచేసిన అభ్యర్థులలో 179 మంది తమ డిపాజిట్లులను పోగొట్టుకున్నారు.

ఐక్య ప్రతిపక్ష సంఘటన ఏర్పాటుకు తెన్నేటి యత్నం

హైదరాబాద్, మార్చి 4

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ప్రతిపక్ష సంఘటనను ఏర్పాటు చేయడానికి ప్రజా పార్టీ నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రయత్నిస్తున్నారు.

ఆయన నిన్ననే యిక్కడికి వచ్చారు. ఈ విషయమే ఆయన ఇండిపెండెంట్ సభ్యులతో చర్చలు జరుపుతున్నారు.

శ్రీ విశ్వనాథం 7 సంవత్సరాల అనంతరం తిరిగి రాష్ట్ర రాజకీయాలలో ప్రవేశిస్తున్నారు. అసెంబ్లీలో ప్రజా పార్టీ సభ్యుడు శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు ఒక్కరే.

నూతన రాజ్యాంగం పట్ల పాక్ విదేశాంగ మంత్రి సంతృప్తి

కరాచీ, మార్చి 4

పౌరుల మూలహక్కుల విషయంలో రాజ్యాంగ న్యాయస్థానాలద్వారానే న్యాయం చేకూర్చే అవకాశాన్ని కల్పిస్తే న్యాయవాదిగా నేను చాలా సంతోషించే వాడినని పాకిస్తాన్ విదేశాంగమంత్రి మంజూర్ ఖాదిల్ ఈరోజు అన్నారు. కాని ప్రస్తుతపరిస్థితులు ఒక పేరిడిగాతనకు చాలా సంతోషాన్ని చేకూరుస్తున్నవని కూడా వారుపేర్కొన్నారు.

శ్రీ మంజూర్ ఖాదిల్ కూడా పాకిస్తాన్ రాజ్యాంగరచనా సంఘసభ్యుడు లాహూర్ వచ్చినతరువాత పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఇటీవల ప్రకటించబడిన రాజ్యాంగం తనకు చాలా సంతృప్తిని చేకూర్చిందని దేశానికి అన్ని విధాలా సరిపడేలా రాజ్యాంగం తయారు చేయాలని సర్వప్రయత్నాలు జరిగాయనీ, కాని అది ఎలా పని చేసేది భవిష్యత్తే నిర్ణయించాలని కూడా శ్రీఖాదిల్ పేర్కొన్నారు.

బీర్‌గంజ్‌లో దాడులు జరగలేదట

నేపాల్ ప్రభుత్వ ప్రకటన

ఖాట్‌మండూ, మార్చి 4

బీర్‌గంజ్‌లో పరిస్థితి ప్రశాంతంగా ఉన్నదని అధికార పూర్వకంగా ఈరోజు యిక్కడ ప్రకటించ బడింది. లోగడ ప్రకటించబడినట్టు బీర్‌గంజ్ పోలీసుస్టేషన్‌పై కానీ,పట్టణాలలోనూ కానీ పోస్టుల పైనదాడులు జరుగలేదని తెలుస్తున్నది.

ఈరోజు ఇక్కడ పేపర్లలో ప్రకటింపబడిన వార్త ప్రకారం రక్షణ చర్యలు సడలింప బడ్డాయనీ, కర్ఫ్యూ కాలపరిమితి కూడా తగ్గించ బడిందని తెలుస్తున్నది. నగరంలో సైనికులు గస్తీ తిరగటం కూడా చాలావరకు తగ్గిందని తెలుస్తున్నది.

మంగళవారం రాత్రి భారత సరిహద్దు పైపునుండి కొందరుజాతి వ్యతిరేకులు బీర్‌గంజ్ కారాగారంపై కాల్పులు జరిపినట్లు ఇదే పత్రిక నిన్న ప్రకటించింది.

"కృష్ణా గోదావరీ నదీజలాల వివాదంలో మద్రాస్ పార్టీ కాదు"

శ్రీ యస్. డి. గుల్హాతీ స్పష్టీకరణ: ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులతో చర్చలు ముగించి ఢిల్లీకి పయనం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 4

కృష్ణా, గోదావరి నదుల జలాల పంపిణీ విషయమై ఏర్పడిన వివాదంలో మద్రాస్ రాష్ట్రాన్ని ఒకపక్షంగా గుర్తించటంజరగలేదని శ్రీ యస్. డి. గుల్హాతీ నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో ప్రకటించారు.

కమిషన్ నియామకానికి సంబంధించిన నిబంధనలను పురస్కరించుకొని ఈ రెండు నదులనిటిక్కీ మద్రాస్ లేక పంజాబ్ లేక మరే రాష్ట్రమైనా తెలిపే కోర్కెలను పరిశీలించి తమ అభిప్రాయాన్ని ప్రకటించవలసి ఉన్నదని ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్ర, మైసూర్, ఒరిస్సా, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు ఈ వాదంలోని పక్షాలని శ్రీ గుల్హాతి వివరించారు.

గత మూడు రోజులుగా తమ సంఘం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధులతో చర్చలు జరిపినదని శ్రీ గుల్హాతి తెల్కొన్నారు.

గుల్హాతిసంఘం సభ్యులు నేడిక్కడి నుంచి ఢిల్లీకి వెళ్ళారు.

మద్రాస్ నగరానికి మంచినీటిని సరఫరా చేసేందుకు, సాగుబడికోసం కృష్ణా గోదావరి జలాలలో వాటాను మద్రాస్ రాష్ట్రం కోరిందనీ, ఆ విషయంపై కమిషన్ తన అభిప్రాయాన్ని ప్రకటిస్తుందనీ, మద్రాస్‌రాష్ట్రాన్ని ఈ వివాదంలో ఒక పక్షంగా పరిగణించటం జరగదనీ శ్రీ గుల్హాతీ వివరించారు.

ఈ వివాదంలో పక్షాలైన ఏడు రాష్ట్రాల ప్రతినిధులను ఈ నెల 15 వ తేదీనుంచి నాయుగురోజులపాటు సమావేశపరచటం జరుగుతుందనీ ఆతరువాత వీలైనంతత్వరలో కమీషన్ నివేదికను సమర్పించగలదని ఆయన అన్నారు

గుల్హాతీ సంఘం పదవీకాలాన్ని మార్చి నెలాఖరువరకు పొడిగించటం జరిగింది.

బగోదర్ వద్దబస్సుతో ట్రక్కు ఢీకొనగా ముగ్గురి దుర్మరణం

మరి 27 మందికి గాయాలు

హజార్‌బాగ్, మార్చి 4

నిన్న సాయంకాలం ఇక్కడికి సమీపాన బగోదర్ రహదారిపై వెళ్తున్న గయా - దన్‌బాద్ రాజ్య రవాణా సంస్థకు చెందిన ప్రయాణీకుల బస్ ఎదురుగా వస్తున్న ట్రక్కుతో ఢీకొని ప్రమాదానికి లోనైన కారణంగా బస్ డ్రైవర్ తోసహా ముగ్గురుప్రయాణీకులు అక్కడి కక్కడే చనిపోయారనీ, గాయపడిన 27 మందిలో 9 మందికి బలమైన గాయాలు తగిలాయని తెలుస్తున్నది.

గాయపడిన వారందరినీ హజార్‌బాస్ ఆస్పత్రికి చేర్చారు. ఈ ప్రమాదంలో చిక్కొన్న ట్రక్కు డ్రైవర్ కూడా హాస్పిటల్ లో స్పృహలేకుండా పడి ఉన్నట్లు తెలుస్తున్నది.

నల్లజండాల ప్రదర్శనంలో పట్టుండానుపిళ్ళకు గాయం

త్రిచూర్‌లో దౌర్జన్య సంఘటన

త్రిచూర్, మార్చి 4

నేడిక్కడ ప్రభుత్వ అతిథి గృహం వద్ద కేరళ ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా మల్నాడ్ కర్షక సంఘం జరిపిన నల్లజండాల ప్రదర్శనల సందర్భంగా చేరిన గుంపులోని వారెవరో విసిరినరాయి తగిలి శ్రీ పట్టంథానుపిళ్ళై గాయపడ్డారు.

జిల్లా వైద్యశాఖాధికారి మరో ఇద్దరు డాక్టర్లు ముఖ్యమంత్రిని వెంటనే పరీక్షించారు. ముఖ్యమంత్రికి జ్వరం తగిలినదనీ, ఆయన ఎదురొమ్ము వాచినదనీ ఆయనను పరీక్షించిన డాక్టర్లలో ఒకరైన శ్రీ వి. యస్. కృష్ణయ్యర్ విలేఖరులకు తెలిపారు.

ముఖ్యమంత్రి ఉద్విగ్నుడైనట్లు కనిపించారనీ, ఆయన ఆరోగ్యపరిస్థితి ఆందోళనకరంగా లేదని, పూర్తిగా విశ్రాంతి తీసుకోవలసిందిగా వైద్యులాయనకు సలహాఇచ్చారని శ్రీ కృష్ణయ్యర్ వివరించారు.

ఈ పట్టణాలలో ముఖ్యమంత్రి కార్యక్రమాలను రద్దుచేయటం జరిగింది.

ప్రభుత్వ అతిథిగృహంలో ముఖ్యమంత్రిని విలేఖరులు సందర్శించగా, తనకు తగిలిన రాయిని వారికి చూపిస్తూ తనకు గట్టి దెబ్బ తగిలిందని ఎదురొమ్ములో నొప్పిగాఉన్నదని ఆయన అన్నారు.

అదేకారులో పయనిస్తున్న శ్రీమతి భానుపిళ్ళైకు ఏ విధమైన హాని సంభవించలేదు.

"నల్లజెండాల ప్రదర్శనల జరుపుతున్నవారు" కొన్ని రాళ్ళురువ్వారనీ, వాటిలో కొన్ని పోతున్న కారులో వచ్చిపడ్డాయని శ్రీ భానుపిళ్ళై అన్నారు.

ముఖ్యమంత్రి "రైతులకు వ్యతిరేకంగా అనుసరిస్తున్న పై ఖరికి"నిరసనగా నల్లజండాల ప్రదర్శనాన్ని జరపనున్నట్టుగా, పాదర్ వడక్కన్ నాయకత్వాన ఆందోళనను కొనసాగిస్తున్న మల్నాడ్ కర్షక సంఘంవారు ప్రకటించారు.

నల్లజండాల ప్రదర్శనం జరిపే నిమిత్తం సుమారు 500 మంది నేడు సాయంత్రం 4-30 గంటలయే సరికి "రామనిలయం" వద్ద చేరారు.

సంగీత నాటక ఎకాడమీ ఇక్కడ ఏర్పాటు చేసిన నలభై తరగతుల ఉత్సవాలను ప్రారంభించే నిమిత్తం మధ్యాహ్నమే ముఖ్యమంత్రి శ్రీ భానుపిళ్ళై వచ్చారు. సుమారు 4-40 గంటలయే సరికి ముఖ్యమంత్రి కారు త్రిచూర్‌కు చేరుకొన్నది. ఆయనకారు ప్రభుత్వ అతిథిగృహాన్ని చేరేసరికి కర్షక సంఘం వాలంటీర్లు నల్లజండాలు ఊపుతూ భానుపిళ్ళైను వ్యతిరేకంగా నినాదాలు చేసారు.

అతిథి గృహం గేటుకు కొన్ని గజాల దూరంలో ఉండగా ముఖ్యమంత్రికి రాయి తగిలింది.

ఈ సంఘటనను పురస్కరించుకొని ఇద్దరిని పోలీసులు అరెస్టు చేసారు.

అప్పటికే 500 మందితో ప్రారంభమైన గుంపు 2వేలకు పైబడింది. నల్లతెండాలు ఊపుతూ నినాదాలు చేయటం ప్రదర్శకులు కొనసాగించారు. ప్రశాంతంగా అక్కడి నుంచి వెళ్ళిపోవలసిందిగా పోలీసు అధికారులు కోరారు కాని ప్రదర్శకులు లక్ష్యం చేయలేదు. దాని మీదట నినాదాలు చేస్తున్నవారిలో సుమారు 30 మందిని అధికారులు పోలీసు స్టేషన్‌కు కొనిపోయారు.

ఈ సంఘటన (రాయి విసరటం) అత్యంత "శోచనీయం" అని పాదర్ వడక్కన్ నేడిక్కడ ప్రకటించారు, మల్నాడ్ కర్షక సంఘానికి ఎట్టిప్రమేయ లేదనికూడాఆయనస్పష్టంచేశారు.

మల్నాడ్ కర్షక సంఘాన్ని, సంఘ నాయకులను అపకీర్తిపాలు చేయాలని, ఉద్దేశపూర్వకంగా ఎవరో రాళ్ళువిసరారని పాదర్ వడక్కన్ అన్నారు.

అతిథి గృహం పరిసరాలలో అంతటా పోలీసు బందోబస్తు ఏర్పాటుచేశారు.

ప్రదర్శనలు శాంతియుతంగా జరిపే పక్షంలో జోక్యంచేసుకోవాలనే సంకల్పం పోలీసులకు లేదని, రోడ్డు ప్రక్క కాలిబాటపై నిలబడి నిరసన ప్రదర్శన జరపటానికి కర్షక సంఘం కార్యకర్తలను అనుమతించామని పోలీసు అధికారి ప్రకటించారు.

ఈ సంఘటనకు బాధ్యులైనవారిపై తీవ్రచర్యలైకొనగలమని పోలీసు అధికారి అన్నారు.

కర్షకసంఘం వినతిపత్రాన్ని స్వీకరించటానికి ముఖ్యమంత్రి నిరాకరించారనీ, ఆయన ప్రతినిధి విరసినవనగా ఈ ప్రదర్శనాన్ని ఏర్పాటు చేసామని సంఘం ప్రతినిధి పేర్కొన్నారు.

గత నెల 19వ తేదీ నుంచి రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో జరుగుతున్న నిరసన దీక్షోద్యమాన్ని విరమించాలని మల్నాడ్ కర్షక సంఘ కార్యవర్గం నేడు నిర్ణయించింది.

జామైకా క్రికెట్ పోటీ "డ్రా"తో అంతం

కింగ్‌స్టన్, మార్చి 4

ఇండియా, జమైకాలమధ్య ఇక్కడ జరిగిన 4 రోజుల క్రికెట్ పోటీ డ్రాతో అంతమైంది.

వివరాలు :-

ఇండియా మొదటి ఇన్నింగ్సు 484 (7 వికెట్లకు డిక్లేర్)

రెండవ ఇన్నింగ్సు 139 (5 వికెట్లకు డిక్లేర్) జమైకా మొదటి ఇన్నింగ్సు 361 రెండవ ఇన్నింగ్సు (4 వికెట్లకు) 129

స్కోరు వివరాలు:

(ఇండియా రెండవ ఇన్నింగ్సు)

జయసింహ (ఎల్. బి. డబ్ల్యు)కింగ్	31
మెహ్రా (ఎల్.బి.డబ్ల్యు) వాలంటైన్	28
కంట్రాక్టర్ (బి) లేవీ	27
బోర్డే (సి) మిల్లర్ (బి) వాలంటైన్	40
నడ్కర్ని (ఎల్. బి. డబ్ల్యు) లేవీ	7
సూర్తి (నాట్ అవుట్)	54
కుందేరాం (నాట్ అవుట్)	4
ఎక్స్‌ట్రాస్	7

వికెట్ల పతనం

1/32 2/75 3/81 4/101 5/175

బౌలింగ్ వివరాలు

వాట్సన్	6-1-30-0
కింగ్	14-0-49-0
నోరెల్	6-0-20-1
లేవీ	15-3-39-2
వాలంటైన్	18-4-51-2

న్యూఢిల్లీ, మార్చి 4

ఈ నెల 12వ తేదీన ప్రారంభం కానున్న లోకసభ సమావేశంలో 8 కొత్త బిల్లులు ప్రవేశం పెట్టబడనున్నవి. వీటిలో ముఖ్యమైనది గోవా, దయ్యూ, డామన్లకు సంబంధించిన బిల్లు.

జారోట్ వద్ద పింగాణీ పరిశ్రమకు ఉపరాష్ట్రపతి ప్రారంభోత్సవం

అంబాలా, మార్చి 4

అంబాలా, చండీగఢ్ రహదారిలో జారోట్ గ్రామంపద్దమున్న సర్వోదయ ఆశ్రయంలో పింగాణి పరిశ్రమకు, ఉపరాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణ నేటి ఉదయం ప్రారంభోత్సవం చేశారు.

నిరుద్యోగులైన గ్రామీణుల ఆదాయాభివృద్ధికి ఈ పరిశ్రమ తోడ్పడుతుంది. గ్రామీణాభివృద్ధి పథకం క్రింద పరిశ్రమ నెలకొల్పారు.

ధారాపాతంగా వర్షం పడుతుండగా ఆశ్రయానికి డాక్టరు రాధాకృష్ణ బయదలో నడచి వెళ్ళారు ఆయనతోపాటు పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్ సింగ్ కైరాన్, ప్రణాళికా సంఘ సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ్ కూడా వెళ్ళారు.

గాంధీజీ శిష్యుడు, సర్వోదయ నాయకుడు అయిన 80 సంవత్సరాల వృద్ధుడు జీవి అన్తుస్ సలాం. ఉపరాష్ట్రపతికి ఆశ్రమాన్ని చూపించారు.

గ్రామీణ పునర్నిర్మాణంలో ఆదర్శయుతమైన పాత్ర ప్రశంసనీయంగానిర్వహిస్తున్నారని జీవి అన్తుస్ సలాంను ఉపరాష్ట్రపతి అభినందించారు.

అంబాలా విమానాశ్రయంవద్ద శ్రీ కైరాన్ ప్రభృతులు ఉపరాష్ట్రపతికి స్వాగతం చెప్పారు.

ఇక్కడికి 17 మైళ్ళ, దూరంలోని రాజపురా గ్రామీణసంస్థకు కూడా ఉపరాష్ట్రపతి సందర్శించారు.

బర్మా పార్లమెంటుకు ఉద్వాసన

అధ్యక్షుని, మంత్రులను అరెస్టుచేసిన సైనిక విప్లవమండలి చర్య

రంగూన్ మార్చి 4

బర్మా పార్లమెంటు ఉభయ సభలను నిన్న రద్దు చేశారు

ఈ నెల మూడవ తేదీ వరకూ సభ్యులు తమతమ వేతనాలను పొందవచ్చునని తెలియ జేశారు. పాన్, కవిన్, కయా, కరెన్, రాష్ట్ర శాసన సభలను కూడా రద్దు చేశారు.

ఈ తరుణంలో ఊరేగింపులూ, ప్రదర్శనలనూ జరపడం వల్ల శాంతి భద్రతలకు ముప్పు వాటిల్లు తుందనీ, అందువల్ల ఎట్టి ప్రదర్శనలనూ జరపరాదని బౌద్ధభిక్షువులను ప్రజలనూబర్మా సైనిక విప్లవ మండలి అభ్యర్థించినది.

సైనిక విప్లవ మండలి నేడు సర్వరకక సమావేశానికి బర్మాలోని ప్రధాన రాజకీయ పక్షాలన్నీ తమతమ ప్రతినిధులను గురించివ ంపవలసిందని కోరారు.

రాజకీయ పక్షాలపై నూతన ప్రభుత్వ విధానం నేడు ప్రకటితం కావలసిఉంది.

బర్మాలోని ప్రధాన రాజకీయ పక్షాలలో ఉనూకుచెందిన యూనియన్ పార్టీ, అంటీ ఫాసిస్ట్ పీపుల్స్ ఫ్రీడమ్ లీగ్, నేషనల్ యునైటెడ్ ఫ్రంటు ఉన్నట్టుమొన్న అరెస్టయినవారిలో బర్మా అధ్యక్షుడుఉన్‌మాంగ్ కూడా ఉన్నట్టు ప్రకటితమైనది.

స్థానిక పౌరపరిపాల నాధిపతులను మిలిటరీ కమాండరులు దర్శించినట్టు, పరిపాలనా నిర్వహణలో వారి సహకారాన్ని పొందినట్టుకూడా సైనికవర్గాల వారు తెలిపారు.

ప్రభుత్వాన్ని సైనికులు ఆక్రమించేసు కోవడానికి 600 సైనిక దళాలు, రెండు టాంకులు మాత్రమే రంగూన్‌లో వినియోగించడం జరిగిన దని సైనికవర్గాలవారు తెలిపారు.

బర్మా ప్రథమఅధ్యక్షుడయినపాన్ షియకై పుత్రుడు ఒక్కడే ఈ తిరుగుబాటులో పాల్గొనాలని కోల్పోయాడని కూడా వీరు తెలిపారు.

బర్మా ప్రధానమంత్రి ఉను నిర్బంధంలో ఉండగా, తన అధ్యక్షతనే విప్లవ మండలి పరిపాలనా బాధ్యత నిర్వహించినదని జనరల్ నెవిన్ తమ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రభుత్వ మంత్రాంగంలోని ప్రధాన నాయకులు 50 మందిని తిరుగుబాటుదారులు అరెస్టు చేశారు

"ప్రజాస్వామ్యంపట్ల ప్రజల ప్రగాఢవాంచకు నిదర్శనం"

ఎన్నికల ఫలితాలపై రాష్ట్రకమ్యూనిస్టు నాయకుడు శ్రీ నీలం రాజశేఖరరెడ్డి వ్యాఖ్య

విజయవాడ, మార్చి 4

రాష్ట్ర శాసన సభలో ప్రధాన ప్రతిపక్షంగా కమ్యూనిస్టు పార్టీని ఎన్నుకొనడం ద్వారా ఆంధ్రప్రజలు అభ్యుదయకర విధానాల పట్ల తమ ఆకాంక్షను అతి స్పష్టంగా అభివ్యక్తం చేశారని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డి నిన్న ఇక్కడ ఒక పత్రికా విలేఖరుల గోష్ఠిలో అభిప్రాయంచారు

ఈసారి ఎన్నికలలో మెజారిటీ రావడం జరిగినప్పటికీ శాసన సభలో బలం తరిగిపోవడమూ, నలుగురు మంత్రులు ఓడిపోవడమూ, మొదలైన విషయాలను కాంగ్రెస్ పార్టీ పర్యావలోకన చేయడం సముచితమని కూడా శ్రీ రాజశేఖరరెడ్డి పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీకి చెందిన కొందరు అగ్రనాయకులు ఎన్నికకాలేకపోయినప్పటికీ శాసన సభలో కమ్యూనిస్టుల బలం చాలా పెరిగిందని ఆయన అన్నారు

"మధ్య ఆఫ్రికా ఫెడరేషన్ విచ్ఛిత్తి సహించబోము"

(o)

సర్ రాయ్ పునరుద్ఘాటన

సారిన్‌బరీ, దక్షిణరొడీషియా, మార్చి 4

బలప్రయోగం ద్వారా సెంట్రల్ ఆఫ్రికన్ ఫెడరేషన్ విచ్ఛిత్తి ఎవరైనా యత్నిస్తే బలాన్ని బలంతో ఎదుర్కొగలమని సర్ రాయ్ వెలెన్స్కీ ఇవాళ తిరిగివెదిరించారు.

అయితే బ్రిటన్ బలప్రయోగం చేయగలదని తానుశంకించడం లేదని కూడా ఆయన అన్నారు. లండన్ నుంచి ఇక్కడికి విమానంలో తిరిగి వచ్చిన సందర్భంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆయన పైవిధంగా అన్నారు.

నెహ్రూతో నిజలింగప్ప చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 4

మైసూర్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప నిన్న ఇక్కడ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి ప్రధాని నెహ్రూను, శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిని విడివిడిగా కలుసుకొని మైసూర్ ఎన్నికల ఫలితాలకు సంబంధించిన విషయాలను, అసెంబ్లీ నాయకుని ఎన్నికకు సంబంధించిన విషయాలన్ని చర్చించారు.

ఎన్నికలలో తను ఓడిపోయినా, పోటీచేయవలసిందిగా అనుమతి లభిస్తే అసెంబ్లీలో తనకు హెచ్చు మెజారిటీ లాగటదని ఆయన నాయకులకు వివరించినట్టు తెలుస్తున్నది.

నిన్నటిరాత్రి ఇక్కడికి వచ్చిన మైసూరు మంత్రి శ్రీ బి. డి. జట్టి కూడ పార్టీ నాయకత్వానికి తాను పోటీచేసే విషయమై అధిష్ఠాన వర్గ నాయకులతో సమాలోచనలు జరుపనున్నారు

బ్రిటిష్ యుద్ధనౌకలో ప్రేలుడు ప్రమాదం

6 మంది దుర్మరణం

ఎర్నాకుళం, మార్చి 4

గత శనివారం ఇక్కడికి సమీపంలో పశ్చిమ సముద్రంలో బ్రిటిష్ యుద్ధనౌక "విరోసా"లో సంభవించిన ప్రేలుడు ప్రమాదంలో 6 మంది మరణించినట్టు కొచ్చిన్ నౌకా కేంద్రాధికారులు నిన్న వెల్లడించారు. మరణించిన వారిలో ఇద్దరు నౌకాధికారులుకూడా ఉన్నారు

ఈ ప్రేలుడుప్రమాదంవల్ల విస్తరించిన మంటలను త్వరలో ఆర్పివేయ గలిగారని, అవసరమైన సహాయం జేయడానికి మరో బ్రిటిష్ నౌక "వెక్సిలా" చెంతనే ఉన్నదని అధికారులు తెలిపారు.

ఈ నౌక సింగపూర్ నుంచి పర్షియన్ గల్ఫ్‌కు వెడుతుండగా ఈ ప్రమాదం సంభవించింది. సైనా నాయకులు 40 మంది ఇంగ్లీషు అధికారులు 17 మంది ఈ నౌకలో ప్రయాణంచేస్తున్నారు.

బెంగాల్ గద్దెపై మళ్ళీ కాంగ్రెస్

కలకత్తా, మార్చి 4

పశ్చిమబెంగాల్ లో తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వంలోకి వచ్చింది కొద్దిగా పెద్దగా మెజారిటీ సంపాదించుకోగలిగింది

పశ్చిమబెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ అతుల్యఘోష్ చెప్పినదానిని బట్టి ఈసారి అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పోయినసారి ఎన్నికలలో కంటె అయిదుసీట్లు ఎక్కువగా సంపాదించుకున్నది.

బీహార్ లోకసభ ఫలితాలు

కాంగ్రెస్‌కు మొత్తం 39 స్థానాలు

పాట్నా, మార్చి 4

బీహార్‌లో 53 లోకసభ స్థానాలలో 39 స్థానాలు కాంగ్రెస్ గెలుచుకున్నది. ప్రతి పక్షాలన్ని కల్సి 14 స్థానాలు గెలుచుకున్నాయి.

పార్టీలవారీగా చూస్తే స్వతంత్ర పార్టీ 7 స్థానాలు, జార్ఖండ్ పార్టీ 3 స్థానాలు, పి. యస్. పి. రెండుస్థానాలు సోషలిస్టులు కమ్యూనిస్టులు లేదా ఒక స్థానం, గెలుచుకున్నారు

'నేఫా' లోహిత్ డివిజన్ ప్రభుత్వ విద్యాలయం ఏర్పాటు

షేక్‌పూర్, మార్చి 8

"నేఫా"లోని లోహిత్ విభాగంలోని దిబంగో లోయలోని గాజరీయాధికారి ఖుర్బ్ కార్యస్థానం పుట్ హిల్స్‌లోని డోయింగ్ నుంచి అనిని అనే చోటికి త్వరలోనే మార్చబడుతుంది. యిరవై యిటివల ఒక విమానాశ్రయం నిర్మించ బడింది. యీ విమానాలు దిగేచోటు నుంచి అనీనికి మోటార్లు జీపులు ప్రయాణం చేసేందుకు వీలుగా ఉండే విధంగా ఒక రహదారి మూడు నాలుగు కిలోమీటర్ల నిర్మించబడుతుంది

బీహార్ అసెంబ్లీ కాంగ్రెస్ నాయకత్వం

బహుశా పోటీ జరిగే సూచన

న్యూఢిల్లీ, మార్చి 4

బీహార్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకత్వానికి పోటీ అని వార్తాంకాగలదని తెలుస్తున్నది కాని ఈ పోటీని నివారించడంలో కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం జోక్యం-కలుగ జేసుకునే అవకాశం కూడా లేకపోలేదు.

బీహార్ ముఖ్యమంత్రి శ్రీ బినోదానంద్ ఝా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవ రెడ్డి, శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిని, శ్రీమతి ఇందిరా గాంధీని కలుసుకొని చర్చలు జరిపారు. ఈ రోజు ప్రధాన మంత్రిని కలుసుణంటారు.

బీహార్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలోని మరో వర్గ నాయకులు శ్రీయుతులు కె. బి. సాహై, ఎం. పి. సిన్హా కాంగ్రెస్ అధ్యక్షుని, కలుసుకొని తిరిగి పాట్నా వెళ్ళిపోయారు. వారు ప్రధాన మంత్రిని కలుసుకొనలేదు. పార్టీ నాయకత్వానికి పోటీ నివారించ కూడదని ఈ విషయం రాష్ట్ర పార్టీకే వదిలివేయాలనివారు కాంగ్రెస్ అధ్యక్షున్ని కోరినట్టు తెలుస్తున్నది, పార్టీలో తమ వర్గానికే మెజారిటీ ఉన్నదని, ఒకవేళ పోటీలో తమ వర్గం వీగిపోయినా ప్రభుత్వనిర్వహణలో మరోవర్గంతో సహకరించగలదని వారు హామీనిచ్చినట్టు తెలుస్తున్నది.

ప్రస్తుత మంత్రివర్గం తమకే మెజారిటీ ఉన్నదని అంటున్నది. పోటీకి కూడా సన్నద్ధమవుతున్నది

ప్రతి పక్షాన్ని ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘటితంగా కృషి చేయవలసిన అవసరాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు బీహార్ నాయకులకు వివరించినట్టు తెలుస్తున్నది

ప్రధాని నెహ్రూ జోక్యం కల్పించుకుంటే తప్పపోటీఅనివార్యం కాగలదు. దేశమంతటా కాంగ్రెస్ లోపల్పడినఅనైక్యతవల్ల నే ప్రతిపక్షాల బలం పెరిగిందని ప్రధాని భావించడంవల్ల ఆయన జోక్యం కల్పించుకొని నాయకుని ఎన్నిక ఏకగ్రీవంగా జరిగేలా ప్రయత్నించ గలరని భావిస్తున్నారు.

కేరళలో నిరుద్యోగ సమస్యా పరిష్కారం

త్రివేండ్రం మార్చి 4

విద్యాసంస్థలు, విద్యాభివృద్ధి విషయంగా ప్రతి సంవత్సరం పెరుగుతోంది. కాని దానికి తగిన ఆర్థిక వ్యవస్థాభివృద్ధి కనపడక పోతున్నందున నిరుద్యోగ సమస్యా పరిష్కారం జరగటంలేదు అందుచే చదువుకొన్నవాళ్ళకి కూడా పనులు దొరకడంలేదు అని కార్మిక రవాణా శాఖ మంత్రి శ్రీ టి. అచ్యుత మీనన్ మొన్న జరిగిన ఉద్యోగ రాష్ట్ర కమిటీ సమావేశంలో చెప్పారు.

ఇంకా-చదువుకున్న వాళ్ళందరూ ఉద్యోగాలకై పట్న వాసాలలోనే ఉండాలని ప్రయత్నం చేయడంకన్న, చుట్టుప్రక్కల గ్రామాలలోకి వెళ్ళి వుద్దేశ్యంలో వుండాలని శ్రీ అచ్యుతన్ అన్నారు.

కేరళలో నిరుద్యోగ సమస్యా పరిష్కారానికి మార్గాలు రెండవ పంచవర్ష ప్రణాళికలో పొర్కొనబడ్డాయని ఇక, మూడవ ప్రణాళికలో కార్మికాభివృద్ధి గూర్చి పరిశ్రమం జరుగనుందని మంత్రి తెలియజేశారు పైన ప్రియర్నాథ్ యిటివరలో ఆరు అడల రూపాయల ఖర్చు కొత్తవాళ్ళితో మ్మిడిలిటీ గానాయలఖర్చు అంచనా వేయబడింది అందుచేత యీ రాష్ట్రంలో 15 లక్షల మంది నిరుద్యోగులు యివ్వడంలోసం సూచనపెట్టాడా తికాలాలలో మార్గం కనుక్కోగలుగుకుందని శ్రీ అచ్యుతన్ అన్నారు,

అల్జీర్స్‌లో తిరిగి సంఘర్షణలు

అల్జీర్స్, మార్చి 4

అల్జీర్స్ వీధులలో నిన్న రాత్రి మళ్ళీ సంఘర్షణలు తీవ్రంగా చెలరేగాయి రెండు బాంబులు ప్రధాన ప్రభుత్వ ప్రతినిధివర్గ భవనం అగ్నిప్రమాదానికి గురిఅయింది

ఆయూబ్ ఖాన్‌తో బౌల్స్ చర్చలు

కరాచీ, మార్చి 4

ఆసియా దేశాలలో పర్యటిస్తున్న అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ ప్రత్యేక సహాయకుడు చెస్టర్ బౌల్స్ నిన్న సాయంకాలం ప్రెసిడెంట్ ఆయూబ్ ఖాన్‌తో చర్చలు జరిపారు. వారు పరస్పర ఆసక్తిగల విషయాలపై సంభాషణలు సాగించారు.

బౌల్స్ మొన్న రాత్రి కాబూల్ నుంచి ఇక్కడకు వచ్చారు

కాశ్మీర్ సమస్య దృష్ట్యా ఇండియా పాకిస్తాన్ల మధ్య సంబంధాలను వారు చర్చించే ఉంటారని భావిస్తున్నారు

విదేశాంగ కార్యాలయం కార్యదర్శి విదేశ వ్యవహారాల అధికారులను కూడా బౌల్స్ కలసికొన్నారు. పాకిస్తాన్ ప్రణాళికా సంఘాధ్యక్షునితో కూడ ఆయన చర్చలు జరిపారు

ఏలూరు కాలువలో శవం

విజయవాడ, మార్చి 3

ఏలూరు కాలువలో ఒక శవం తేలియాడుతుండడం నిన్న సాయంత్రం కనుగొన్నారు శవాన్ని బయటికి తీసి నప్పుడు రెండుకాళ్ళు ఖండించబడి, వ్యక్తి తీవ్రంగా గాయపడినట్లు తెలిసింది

మధ్యవయస్సు ఉన్న మృతుని శరీరాన్ని పోలీసులు గుర్తుపట్టలేకపోయారని అంటున్నారు. శవాన్ని పరీక్షకు పంపడం జరిగింది

[స్వ.వి]

హైదరాబాదు, మార్చి 4

కాంగ్రెసు నాయకులు స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న యోధులు, రచయిత అయిన శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు ఆకస్మిక మరణానికిచింతిస్తూ హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ మొన్న సమావేశమై శ్రీవారి ఆత్మకు శాంతి చేకూర్చుగాక యని తీర్మానము చేసారు.

యూనివర్సిటీ పరిశోధనా కేంద్రానికి అమెరికా నుంచి 2500 కోళ్ళ బహూకరణ

బొంబాయి, మార్చి 3

అమెరికా ఇండియాకు విరాళంగా ఇచ్చిన 2500 కోడిపిల్లలు (ఒక్కరోజు వయస గలవి) నేడు రోం మీదుగా బొంబాయి చేరినవి వీటిని హైదరాబాదు పంపుతారు. ఉస్మానియా యూనివర్సిటీ వెటర్నరీ కాలేజీలో కోళ్లకు చౌకగా బలవర్ధక ఆహారాన్ని తయారు చేయటానికి గ్రుడ్ల ఉత్పత్తి పెంచటానికి జరుగుతున్న పరిశోధనలకు ఈ కోడి పిల్లలు ఉపయోగపడతాయి.

ఏర్ ఇండియా విమానంలో బొంబాయి చేరిన ఈ కోడిపిల్లలు అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సహాయ సంస్థ (యు.ఎస్ ఏ ఐ డి) నిర్వహిస్తున్న అమెరికా ప్రభుత్వ విదేశీ సహాయ కార్యక్రమంక్రింద ఇండియాకు సరఫరా చేయబడినవాటిలో అయిదివకిస్తావి, మొదటి కిస్తా 30,000 కోడి పిల్లలు 1958లో సరఫరాచేయబడినవి. తర్వాత మూడు కిస్తాలలో ఒక్కొక్కసారి 25 00 కోడిపిల్లలు వంతున సరఫరా అయినవి

వీటిని తీసుకోటానికి హైదరాబాదు నుంచి బొంబాయి వచ్చిన యు.ఎస్.ఏ.డి. కోళ్ళ నిపుణుడు డాక్టర్ ఎరల్ ఎస్ మూర్, ఈ కోడిపిల్లలు గ్రుడ్లు ఎక్కువగా పెట్టే మిశ్రమ జాతివని చెప్పారు డాక్టర్ మూర్ ఉస్మానియా యూనివర్సిటీ వెటర్నరీ కాలేజీలో పనిచేస్తున్నారు

కోడి పిల్లలకు ఆహారం తయారు చేయటం గురించి డాక్టర్ మూర్ చెబుతూ "ఇండియా పరిస్థితులకు తగినట్లు తయారు చేయాలంటే ఆరు రకాల ఆహారాల విషయంలో ప్రయోగాలు చేయవలసి ఉంటుందని చెప్పారు

బాటా ఆయిల్ మిల్స్‌వారు ఈ ఆహారాలు తయారు చేయటానికి పేరు పెనగ పిట్టు, కొబ్బరినూనె పిట్టు సహాయం చేస్తున్నారు. వచ్చే అయిదుమాసాలలో 36 టన్నుల పిట్టు సరఫరా చేయటానికి బాటా అంగీకరించారు. ఈ సరఫరా తాలూకు తొలి బస్తాలను ఈ మిల్సు రీసెర్చి లేబరేటరీకి చెందిన డాక్టర్ పి.వి. వాలిగా శ్రీ ఎం.సి. బదానీ ఈ రోజు ఉదయమే డాక్టర్ మూర్‌కి అందజేశారు.

ఈ కోడిపిల్లలను చుట్టూ తీగల దడి, పూరి కప్పులతో చౌకగా నిర్మించిన కోళ్ల గూటిలో పెంచుతారని డాక్టర్ మూర్ చెప్పారు ఈ గూడు పూరి కప్పుపైన వేయటానికి పోలిథిలిన్ రేకులను కలకత్తాలోని యూనియన్ కార్బైడ్ కంపెనీ బహుకరించేసింది.

ఈ విధంగా గూటిలో ఉంచిన కోడి పిల్లలు చౌకగా, కోడి గ్రుడ్లు అధికంగా లభించ చేసే పద్ధతులను పరిశీలించటానికి తోడ్పడతవని డాక్టర్ మూర్ చెప్పారు.

ఈ కోడిపిల్లలు కనెక్టికట్ రాష్ట్రంలోని గ్లాస్టన్‌బరీ రైతు అర్చర్ ఏకర్స్ దోలో నడుపుతున్న కోళ్ల క్షేత్రం నుంచి రవాణా చేయబడినవి. అర్చర్ బొంబాయి దగ్గర, కలకత్తా దగ్గర రెండు కోళ్ల క్షేత్రాలను స్థాపించటానికి సన్నాహాలు చేస్తున్నారని డాక్టర్ మూర్ చెల్లడించారు.

శ్రీ కృష్ణమీనన్‌కు ఘనస్వాగత మివ్వటానికి ఢిల్లీలో సన్నాహాలు

న్యూఢిల్లీ, మార్చి 3

సోమవారం ఉదయం శ్రీ కృష్ణ మీనన్ ఢిల్లీ చేరినప్పుడు ఘనస్వాగత మివ్వాలని ఆతని అభిమానులు కొందరు యిక్కడ పెద్దఎత్తున సన్నాహాలు చేస్తున్నారు

కాసు పోటీచేసి ఉత్తర బొంబాయి నియోజకవర్గ ఫలితాలు అధికారపూర్వకంగా ప్రకటింపబడనున్నందున శ్రీ మీనన్ బొంబాయికి వెళ్లారు

'జంతుసంతతికూడా నార్కుటిక్కుచేసేవి'

శ్రీ మీనన్ ఆత్మవిశ్వాసం

లండన్, మార్చి 4

"పశువులకు కూడా టిటుఉంటేలిటి నాకేచేవి" అని రక్షణ శాఖామంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ అన్నట్టు లండన్ పత్రిక 'డైలీ హెరాల్డ్' బొంబాయి విలేకరి వార్తను పంపినట్టు ప్రకటించింది.

"నేను కమ్యూనిస్టని ఆరోపించారు కాని ఎన్నికలప్రచార సమయంలో కూడా ఈ ఆరోపణకు నేను సమాధానం ఇవ్వలేదు. దీనికి ప్రజలే సమాధానమిచ్చారు. ఇది వ్యక్తిగతానికి సంబంధించినది కాదు. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంపైన శ్రీ నెహ్రూపైన ఉన్న విశ్వాసమే దానికి కారణం? అనికూడా శ్రీ మీనన్ అన్నట్టు ఈ పత్రిక ప్రకటించింది.

మీనన్ విజయంపట్ల బఖీగులాం మహమ్మద్ హర్షం

సంతృప్తి ప్రకటిస్తూ బొంబాయి పి. సి. సి. అధ్యక్షునికి సందేశం

బొంబాయి, మార్చి 4

రక్షణమంత్రి శ్రీకృష్ణమీనన్ ఉత్తర బొంబాయి పార్లమెంటరీ నియోజకవర్గంలో విజయం సాధించినందుకు జమ్మూ - కాశ్మీర్ ప్రధానమంత్రి శ్రీ బఖీగులాం మహమ్మద్ సంతృప్తిని ప్రకటించారు. ఈ సందర్భంలో ఆయన బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాధ్యక్షునికి ఒక సందేశం పంపారు

దేశవ్యాపితమైన ఆనందోత్సాహాలలో జమ్మూ - కాశ్మీర్ రాష్ట్ర ప్రజలు పాలుపంచుకున్నారని కాంగ్రెస్ సంస్థ అధ్యర్యంలో అభివృద్ధి చెందిన ప్రజాస్వామ్య సూత్రాలు మతసామరస్యం పట్ల ప్రజలకుండే ప్రేమ విశ్వాసాలు ఈ సంఘటన ద్వారా పెల్లడైనవని శ్రీ గులాంమహమ్మద్ సందేశంలో పేర్కొన్నారు

రాజేశ్వరరావు మృతికి సంతాప సభ

హైదరాబాదు, మార్చి 4

శ్రీ కృష్ణదేవరాయలాంధ్ర భాషా నిలయంలో రక్షణ మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన రాజేశ్వరరావు గారి ఆకస్మిక మరణానికి సంతాపసభ జరుగును

శ్రీ యుతులు ఆచార్య శ్రీ నాగార్జున, ఆచార్యులు, అష్టావధాని కోటేశ్వరశర్మగారు పాల్గొని ప్రసంగిస్తారు.

లక్సెంబర్గ్ సిరియా,

మార్చి 4

ఇక్కడనున్న ఒక పెట్రోలుబంకులో మరో ట్రక్కుతోడికొన్న ఫలితంగా 81 మంది మరణించారు.

కులతత్వ పురాలే కాంగ్రెస్ ఓటమికి కారణాలు

గుంటూరుజిల్లా ఎన్నికల సమీక్ష

గుంటూరు మార్చి 4

కులతత్వం, పరస్పర రాజకీయాల మూలంగా కాంగ్రెస్ గుంటూరు జిల్లాలో పరాజయాన్ని ఎదుర్కొనింది ఈ జిల్లాకుఉండే 25 స్థానాలలో కనీసం సగంస్థానాలు అయినా కాంగ్రెసుకి దక్కలేదు.

తాము పదిలిస్తున్న అసెంబ్లీ లోక్ సభ సీటాలు అన్నిటిలో గెలుపొందగలమని స్వతంత్రపార్టీ మొదటినుంచి దాలా నమ్మకంతో ఉండేది. కాని దానికి చావుదెబ్బ తప్పింది కాదు. ఆపార్టీ అభ్యర్థులు నిన్నమొదలు పెద్దపరకు ఎన్నికలలో ఓడిపోయారు

వది అసెంబ్లీ నియోజకవర్గాలలోను, ఒక లోక్ సభస్థానానికి పోటీచేసిన జనసంఘం అభ్యర్థులు దాదాపు అందరూ ధరావత్తు కోల్పోవడంతో ఆ పార్టీ దిగ్భ్రమచెందింది.

మొత్తం 25 స్థానాలలో కాంగ్రెసుకు 11 మాత్రం లభించాయి

మంగళగిరి నియోజకవర్గంలో పోటీచేసిన కాంగ్రెస్ అభ్యర్థి, ఆంధ్ర యట్రిడ్ యూనియన్ కాంగ్రెసు నాయకుడు శ్రీ టి. రంగారెడ్డి, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానానికి పోటీ చేసిన జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ మేడూరు నాగేశ్వరరావుల ఓటమికి విచ్చల విడిగా స్వైర విహారం చేసిన కులతత్వం, కాంగ్రెస్ వాదులలో ఏర్పడిన ముఠాలు మూలకారణాలుగా చెబుతున్నారు.

గుంటూరులో కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ కె. నాగయ్య చేతిలో ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ ఎ యస్. చలపతిరావు పరాజయంతో కాంగ్రెస్ వాదులకు కనువిప్పు కలుగుతుందని భావిస్తున్నారు

దేశ భక్తకొండా వెంకటప్పయ్య, ఉన్నవ లక్ష్మీనారాయణ, ఆంధ్ర కేసరి ప్రకాశం పంతులు మొదలగు ప్రముఖ నాయకులకు ఆలవాలమైన గుంటూరు చరిత్రలో మొదటి సారిగా కమ్యూనిస్టు అభ్యర్థి 7 వేల మెజారిటీతో అసెంబ్లీకి ఎన్నికైనారు.

ఈ జిల్లా అంతటిలో తెనాలి లోక్ సభ స్థానానికు పిరంగి పురం అసెంబ్లీ స్థానంలో జరిగిన ఎన్నికలు ప్రముఖ స్థానం ఆక్రమించాయి

తెనాలి లోక్ సభ నియోజకవర్గం వోటర్లు, స్వతంత్రపార్టీ నిర్మాత శ్రీ రాజగోపాలాచారి బోధనలు వేద వేదాంతాలని అనుకోవాల్సి ఉంటుంది.

తెనాలిలో ఆచార్యరంగా విజయం దేశం మొత్తంమీద స్వతంత్ర పార్టీకి విజయంగా భావించబడుతుందని శ్రీ రాజగోపాల చారి ఫిబ్రవరి 8 వ తేదీన తెనాలి బహిరంగ సభలో ఉద్ఘాటించిన విషయం పాఠకులకు విదితమే.

గత ఎన్నికలలో పోల్చి చూస్తే ఈ ఎన్నికలలో పోలింగు అధికంగానే జరిగినది. కమ్యూనిస్టు పార్టీకి ఎక్కువ శాతం వోట్లు లభించాయి స్వతంత్ర పార్టీ, జనసంఘం రంగంలో ప్రవేశించడంతో కాంగ్రెస్ బలం నన్నగిల్లిందని భావిస్తున్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగినందుకు జిల్లాపోలీసు సూపరింటెండెంటు శ్రీ టి. పున్నయ్య, ఇతరపోలీసు ఉద్యోగులు ప్రశంసార్హులు

చీఫ్ ఎలక్షన్ కమిషనర్ సోమవారం డోంగా పయనం

తిరిగి ఓట్లలెక్కింపు కార్యక్రమంపై వాద, ప్రతివాదనల పరిశీలన

లక్నో, మార్చి 3

రెండవసారి ఓట్ల లెక్కింపు కార్యక్రమం నిలుపుదల జరిగిన పార్లమెంటు నియోజకవర్గాలలోనికి డోంగాకు చీఫ్ ఎలక్షన్ కమిషనర్ శ్రీ కె.వి.కె. సుందరం, డిప్యూటీ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసరు శ్రీ గురుదేవ్ సింగ్‌తో పాటు సోమవారం వెళ్ళనున్నారు

ఈ విషయంపై వాదప్రతివాదాలను విచారించి శ్రీ సుందరం తీర్పునిస్తారు.

జనసంఘం అభ్యర్థి శ్రీ వాజ్‌పాయ్ అభ్యర్థనపై బలరామపురంలో రెండవ సారి ఓట్ల లెక్కింపు కార్యక్రమం ప్రారంభమవగానే కాంగ్రెస్ అభ్యర్థిని శ్రీమతి సుభద్రాజోషి అభ్యంతరం తెలిపిన ఫలితంగా ఆ కార్యక్రమం ఆగిపోయింది

అస్సాం రాష్ట్ర శాసనసభ ఫలితాలు

అస్సాంలో రాష్ట్ర శాసనసభకుపోటీ చేసిన వివిధ పార్టీల అభ్యర్థుల సంఖ్య గెలిచిన వారి సంఖ్య (బ్రాకెట్లో) దిగువ విధంగా ఉన్నవి

మొత్తం స్థానాలు	105
ఫలితాలు ప్రకటింపబడిన స్థానాలు	105
మొత్తం వోట్ల సంఖ్య -	4934804
పోలైనవోట్లు (నెల్లని వోట్లతో కలుపుకొని)	26 03,383
కాంగ్రెస్	109 (79)
ప్రజా సోషలిస్టు-	56 (6)
కమ్యూనిస్టులు	31
వాక్ లీడర్సు కాన్ఫరెన్స్-	16(11)
ఆర్. సి. పి. ఐ.	14 (1)
లోహియా సోషలిస్టులు	(9)
జనసంఘం	4
ఇండిపెండెంట్లు-	177 (8)

'మూర్తీభవించిన ఆంధ్ర జాతీయత'

(o)

స్వర్గీయ శ్రీ కాళేశ్వరరావుకు ప్రముఖుల జోహారు

హైదరాబాదు మార్చి 4

రాజధానిలోని సాహిత్య, సంగీత లలితకళల్నన్నిటి యిజమాన్యము నిచ్చి కీర్తిశేషులైన అయ్యదేవర కాళేశ్వరరావుకు జోహారు అర్పించడానికి ఆంధ్రసాహిత్యపరిషత్తు ఆవరణలో సభ జరిగింది

సభకు శ్రీ గిడుగు సీతాపతి అధ్యక్షతవహించారు.

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారితో తమకు 1908 నుండి పరిచయంవుందనీ తరుచూ వారి తండ్రిగారైన గిడుగు రామ్మూర్తి పంతులుగారితో వెళ్లడం జరిగిందనీ అధ్యక్షులు చెబుతూ కాళేశ్వరావుగారు చిన్న పెద్దలందరితో సమానంగా మాట్లాడే వారనీ ఏదైనా అభిప్రాయభేదం వచ్చినా ఎవరినుకూడా నొప్పించకుండా జవాబు యిచ్చేవారనీ ఎదటివారు చెప్పేది సావకాశంగా వినేవారని శ్రీ సీతాపతి చెప్పారు.

ఇంకా - స్థిరత్వ వృత్తిలో వున్నా అబద్ధంఅడడం అనేది వారిజన్మ ఎదురనీ నిర్మొహమాటంగా వున్నదున్నట్టు చెప్పడమే ఆశయం గాగలవారనీ, నిర్మొహమాటలలో కూడా సున్నిత స్వభావం కలవారనీ, కాళేశ్వరావుని గూర్చి శ్రీ సీతాపతి చెప్పారు.

అలితకళా అకాడమీ ఉపాధ్యక్షుల ప్రఖ్యాతి చిత్రకళాకారులు శ్రీ ఎస్. ఎన్. రామకూర్. (రామకూరి సత్యనారాయణ) శ్రీ పంతులుగారి వుదార స్వభావాన్ని గూర్చి తెలిపారు

అసెంబ్లీ స్పీకరుగా శ్రీకాళేశ్వరరావు తగు సమర్థతతో, చాకచక్యంగా, అన్ని వర్గాలవాళ్ళ సమానంగా సంభాలించుకుంటూ వస్తూ స్పీకరుగా అందరి అభిమానానికి పాత్రులైనారని శ్రీ చావలి వెంకటరామమంతరావు చెప్పారు.

శ్రీకాళేశ్వరరావుగారు బెజవాడలో పోటీచేయక పోతే పోటీచేసిన తర్వాత ప్రచారనిమిత్తమై తాము అక్కడకు వెళ్ళి కృషిచేయకపోతే, యిప్పుడున్న వాతావరణాన్నిబట్టి కాంగ్రెసుకు ఆస్థానం లభించేదని చెప్పి, బెజవాడలో ఎన్నికల ప్రచార నిమిత్తంమై వెళ్ళారనీ. బెజవాడలో ఆస్థానం కాంగ్రెస్‌కు రాకపోతే అంతకన్న అవమానం ఇంకొకటి ఉండదనే పట్టుదలతోటే శ్రీవారు పోలింగు జరిగేంతవరకూ ప్రచార సన్నాహాల్లో నిమగ్నులయ్యారని, కాళేశ్వరావుగారితో సన్నిహితంగా ప్రచారంలో పాల్గొన్న దక్షిణ హిందీ ప్రచార సభ అధ్యక్షులు శ్రీ వేమూరి శర్మ చెప్పారు

కాళేశ్వరావుగారుఆంధ్రరాష్ట్రంలో తెలంగాణ కలసి, విశాలాంధ్ర అవతరణకై చేసిన పోరాటం యింతింత కాదనీ, బెజవాడలో వారికి ఎంత వలుకుబడి ఉందో, వారితో సమానంగా వారు స్పీకరు పదవి పొందిన నాటి నుండి రాజధానిలోని వివిధ సాహిత్యకళాసంస్థలన్నిటితోనూ సంబంధం వారికి కలిగిందనీ ముఖ్యంగా వారు తెలంగాణా వ్యక్తిగతంగా పైచూపిన ప్రత్యేక అభిమానం ప్రశంసనీయమని "గోల్కొండ" సుబ్బారావు విశదీకరించారు.

కాళేశ్వరరావుగారితో చాలాకాలం నుండి నన్ని హితసంబంధం కలిగి, సహచరులుగా కాంగ్రెస్‌లో పనిచేసిన శ్రీ ఆత్మకూరి గోవిందదాస్యులు మాట్లాడుతూ - కాళేశ్వర్రావుగారూ తనూ చాలాకాలంగా కాంగ్రెసు సంస్థలో పాల్గొన్న విశేషవివరాలను తెలిపారు. ఇంకా - ఆంధ్రులనుగూర్చి ఆ వాడు గాంధీగారు చేసినవ్యాఖ్యకు అర్థంఏమి మాలాంటివాళ్లకు తెలియక పోగా, పట్టాభి మున్నగువారం ఎవరికి తోచిన జవాబు వారు, చెబుతూంటే, అసలు ఆ ప్రశ్నన్ని బాపూజీవేయడానికి కారణం ఏమైవుంటుంది. అని మాని పుట్టుపూర్వోత్తరాలు పైకి పెల్లగించారు. అంటే ఏదైనా ఒక ప్రశ్న గాని సమస్యగా పస్తే దానినుండి బయట పడ్డం ఎలాగా అని ఆలోచించే సామాన్య మనస్తత్వాల్లాగ గాక, వాటి పుట్టు పూర్వోత్తరాలు తెలుసుకునేదాకా వదలని పట్టుగల వ్యక్తి అనీ, వారు స్పీకరుగా వున్నప్పుడు ఎవరైనా పొరబాటుగాని, తప్పుగాని చేస్తే దాన్ని తన మేధాశక్తిచే సవరించి, అందరినీ ఒక త్రాటిమీద నడిపించే ధీశాలి అని శ్రీ గోవిందదాస్యులు చెప్పారు

ఇంకా వారి ఆఖరి రోజుల్లో భాషాభివృద్ధి విషయమై ఎన్నో ఆశలు పెట్టుకున్నారనీ అందుకు ఎన్నో లక్షల రూపాయిలు వసూలుచేసి, రచయితల గ్రంథాలను ప్రచురించే వుద్దేశ్యంతో వారు స్థాపించిన తెలుగు-ఉర్దూ నిధిని పట్టిస్థాయిలో ఆచరించిన నాడు అంతకన్న వారికి గ్రాండ్ సమ్మానం యింకోటి వుండదని శ్రీ ఆచార్య తెల్పారు.

ఆంధ్రమహాసభ ఎడిషన్ కార్యదర్శి శ్రీ రామానుజరావు మాట్లాడుతూ వారి ఆశయాల్ని ఆచరణలో పెట్టేందుకు, వారు తలపెట్టిన సంస్థద్వారా సాహిత్య ప్రచారానికి పూనుకుంటున్నట్టు తెలిపారు

సమావేశకర్త శ్రీ పోతుకూచి సాంబశివరావు, యిన్ని ప్రముఖ సంస్థల వారందరి యాజమాన్యమున యీ సభ జరగడం సంతోషమని, నబుతూ సంతాప తీర్మానాన్ని చదివి వినిపించాడు

సభానంతరమున సంతాపసూచనగా, కాళేశ్వర్రావుగారి ఆత్మశాంతికై, కొద్ది నిమిషాలపాటు సభ్యులందరు లేచి, మౌనంగా నిలబడ్డారు.

పంచాంగం

సోమవారం

5-3-1962

శ్రీప్లవ సం॥ర మాఘ బహుళ చతుర్దశి రాత్రి 7-47 వరకు, ధనిష్ట పగలు 3-46 వరకు వర్జ్యం రాత్రి 10-4 మొదలు 11-28 వరకు.

వ్యాపారస్తులకు - వెండి బంగారాలు, మంది ప్రత్తినూలుమంది, నూనె దినుసులు తేజీ మిర్చి తేజీ, ధాన్యాలు అవరాలు మంది.

రైతులు.- గట్టు బాగుచేయుటకు, కలుపుతీయుటకు, నీటివనరులు ఏర్పాటు చేయుటకు, నూతన ప్రారంభములకు అనుకూలము

మంచిచెడ్డలు:-ప్రయాణాలకు, డబ్బు ఇచ్చి పుచ్చుకోడాలకు, కాంట్రాక్టులు. అగ్రిమెంట్లకు, స్థిరాస్తి పరిష్కారాలకు, కుటుంబ విషయాలకు స్వేచ్ఛుకేషన్, వ్యాపారముకు మంచిదిగాదు. అధికారుల వల్ల మాట,కలహములు రావచ్చు.

అదృష్ట సంఖ్యలు-. 9-8-7.

మెదక్ జిల్లా ఎన్నికల

సర్కస్‌రామ ప్రదర్శనకు జియోడెసిక్ డోమ్ నిర్మాణం పూర్తి

మద్రాసు, మార్చి 4

కాంగ్రెసు గ్రౌండ్సులో నిర్మించిన సిమెంటు దిమ్మెను రమారమి మూసివేసిన ప్లాస్టిక్ దుప్పటికి దూరంగా వెళ్ళి గాలిబొట్టే పంపును తిప్పటానికిముందు "ఇక మేము పని ప్రారంభిస్తాం" అంటూ సర్కస్‌రామ మేనేజర్ శ్రీ రిచర్డ్ ఎల్. సింప్సన్ ఒక కేక పెట్టారు ఆయన సహాయకుడు శ్రీ ఎ. ఎల్ హాన్సన్ ఆ ప్లాస్టిక్ దుప్పటికి కంతలు ఏమీ లేకుండా చూచి సరైన స్థానంలో ఉంచారు.

వెంటనే పంపుద్వారా వచ్చిన గాలి అడుప్పటిక్రింద దాగిఉన్న బ్రహ్మాండమైన గాలి గుమ్మటంలో ప్రవేశించి దానిని 100 అడుగులు వైశాల్యంతో పైకి లేవదీయసాగినది. దానిని చూస్తుంటే ఒక పనుగు తేస్తున్నట్లు అనిపించింది. ఒక గంట లోపుగా, ఆ గాలి గుమ్మటం ప్లాస్టిక్ దుప్పటిని 80 అడుగులు ఎత్తున ఉన్న చట్రానికి నడిబొడ్డుతాకేటట్టుచేసింది

ఈ లోపుగా శ్రీ హాన్సన్ అల్యూమినం చట్రం పైకి ఎక్కి ఆ దుప్పటిని చట్రం నడిబొడ్డుకు ముడివేశారు, ఆ దుప్పటికి తగిలించి ఉన్న గొలుసులను అనేక మంది కార్మికులు చట్రంలో ఉన్న వల్లలకు బిగించి కట్టారు. ఆ విధంగా పైనుంచి క్రిందివరకూ ఆ ప్లాస్టిక్ దుప్పటిని చట్రానికి బిగించుకుంటూ వచ్చారు.

మద్రాసులో తెహెరా డేసిక్ డోమ్ నిర్మాణం పూర్తి అయింది తేన గోళము వన్నె ప్లాస్టిక్ దుప్పటి ఎండకూ, గాలికీ తట్టుకోగలదు. ఈ డోమ్‌లో వాల్ట డిస్నీ నిర్మించిన విచిత్ర చలన చిత్రం సర్కస్‌రామను మార్చి 26 వ తేదీ నుంచి ప్రదర్శిస్తారు. ప్రవేశం ఉచితం.

సర్కస్‌రామ సౌండ్ టెక్నిషియన్ జాయ్ టి. వాన్‌సిమన్ ఆ డోమ్‌పై భాగంలో బ్రహ్మాండమైన ఎగ్జాస్టి ఫ్యాన్ బిగించబోతున్నారు. ఆడోమ్‌లో ఏర్ కండిషనింగు ఏర్పాటు చేస్తారు. ఆడోమ్‌లో 800 మంది ప్రేక్షకులు పోయిగా 22 నిమిషాల సేపు ఆ రంగుల సర్కస్‌రామ చూస్తూ తాము అమెరికాలో తర్యటిస్తున్న అనుభూతి పొందుతారు.

సర్కస్‌రామ చలన చిత్రాన్ని నిర్మించే పద్ధతి

సర్కస్‌రామ ప్రదర్శింపబడిన ప్రతి పట్టణంలో బొంబాయి కానీయండి మాస్కో కానీయండి-ఎవరినోట విన లోయినా దానిమాటే. ఈ అపూర్వ సాంకేతిక కళానృష్టిని చూసిన ప్రేక్షకులందరూ సర్కస్‌రామను ఒకే సమయాన నలుమూలలా ప్రదర్శించడమేలా సాధ్యపడిందని ఆలోచింప సాగారు.

(అమెరికా సమాచార కార్యాలయం అధ్యర్యాన మద్రాసులో మార్చి 24వ తేదీ మొదలుకొని సర్కస్‌రామ ప్రారంభమవుతుంది.)

అమెరికన్ ఫిలిం నిర్మాతలలో బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేర్గాంచిన వాల్ట్ డిస్నీ దానిని అభివృద్ధి చేసి తన ప్రఖ్యాత కాలిఫోర్నియా వినోద ఆరామం డిస్నీలాండ్‌లో 1956 లో తొలిసారి ప్రదర్శించారు. 22 నిమిషాల సేపు జరిగే ఈ సినిమా ప్రదర్శనలో ప్రేక్షకులందరూ అమెరికాలోని ప్రసిద్ధ స్థలాలను చూడవచ్చు.

పేరుకు తగినట్లు, సర్కస్‌రామ అంటే వర్తులాకారంలో ఉన్న సినిమా తియేటరు. దీనిలో ప్రేక్షకుల చుట్టూ 360 డిగ్రీలలో అమెరికాలోని వివిధ ప్రదేశాలను ప్రదర్శిస్తారు. ఈ తియేటరులో తట్టున గుండ్రంగా ఏర్పాటు చేసిన తెరలమీద పడే చలన చిత్రాన్ని ప్రేక్షకులు మధ్యగా నుంచుని చూడ వీలవుతుంది.

ఈ ఫిల్మ్‌ను పదకొండు 16 మిల్లీ మీటరు కెమేరాలతో తీస్తారు. వీటిని గుండ్రంగా ఉన్న పెద్ద అల్యూమినమ్ పళ్ళానికి బిగించి, వివిధ దృశ్యాలను 321/2 డిగ్రీల కోణం మొదలుకొని 360 డిగ్రీల డిక్కుక్రం వరకూ ఒకేసారి ఫోటోగ్రాఫు చేస్తారు.

నేలమీద దృశ్యాలు ఫోటోగ్రాఫ్ చేసేటందుకు, ఈ కెమెరాల యూనిట్‌ను కారుమీదగానీ రైలుమీదగానీ బిగిస్తారు. న్యూయార్కు హార్బరు దృశ్యాలు ఫోటో తీసేటందుకు ఒక ఎత్తయిన పడవ నెత్తిమీదను ఏర్పాటు చేశారు. ఆకాశం మీదనుంచి తీయడానికి విమానంక్రింద వ్రేలాడదీశారు.

సర్కస్‌రామలో గ్రుండ్రంగా ఉండే తియేటరు, దానిమీద గొడుగువలే ఉండే జియోడెసిక్ డేరా.

ప్రేక్షకుడు ముందు చూసేది 30 అడుగుల ఎత్తు 100 అడుగుల వ్యాసం గలిగిన వెండి వన్నె డేరా, దీని ప్రధాన ద్వారం మొదలుకొని 15 అడుగుల పొడవు 60 అడుగుల వెడల్పు గల ఒక ప్రాంతాన్ని కేటాయించారు తర్వాత ప్రదర్శనం చూడటానికి వచ్చి ఉండే సుమారు 600 మంది ప్రేక్షకులు అక్కడ ఉంటారు.

30 నిమిషాలలోపుగా, జరుగుతున్న ప్రదర్శన పూర్తి అయిన తర్వాత వారంతా గుడారం దర్వాజా వద్దకు వస్తారు 25 అడుగుల పొడవు గల దారిని నడిచి వేడుకుల స్థానం దగ్గరకు వస్తారు. గుండ్రంగా ఉన్న ఈ ప్రదేశం 50 అడుగుల వ్యాసం, 18 అడుగుల ఎత్తుచుట్టూ గోడకలిగి ఉంటుంది. దీనిపైన సూటిగా ఈ గుడారాన్ని కవచంగా మరో డేరా ఉంటుంది. లోపలి తట్టు నల్లని వెల్ట్ ఉండటం చేత లోపలికి ఎండ రాదు.

ప్రేక్షకుల చుట్టూ ఉన్న గోడలో 10 అడుగుల పై భాగంలో 11 తెరలు అమర్చారు వీటి మీద 11 ప్రొజెక్టర్లతో చలన చిత్రాన్ని ప్రదర్శిస్తారు. ఇవన్నీ ఒకసారి పనిచేసే ఏర్పాటు చేశారు.

ప్రేక్షకులు తమ చుట్టూ ఉన్న గుండ్రంగా ఉన్న తెరలపై వడే చలన చిత్రాన్ని ప్రొజెక్టర్లు, సీట్లు వగైరా ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడగలరు. నలుమూలలా కనిపించే ఈ సినిమా చూచే ప్రేక్షకులు తాము ఆయా ప్రదేశాలలో ఉన్నట్టు అనుభూతి పొందుతారు. ఆ సినిమాలో ఒక బస్సువేగంగా న్యూయార్కు నగరంలోనికి వస్తున్నప్పుడు గానీ, తేజా గ్రాండ్ కాన్యన్‌లో విమానం చాల దగ్గరగా వచ్చినప్పుడు గానీ ప్రేక్షకులకు గగుర్పాటు కలిగించేటంతటి వాస్తవికత అందుకొన వస్తుంది

భారత వెటరినరీ సంస్థకు అమెరికా సహాయం

వాషింగ్టన్, మార్చి 4

అమెరికా వ్యవసాయ శాఖ ఇజత్ నగర్‌లోని ఇండియన్ వెటర్నరీ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్‌కి 1,97 487 డాలర్లు (94లక్షలరూపాయలు)రాశం(గ్రాంటు) ఇచ్చింది. అమెరికాలో ఉష్ణ ప్రదేశాలలోనూ తడితడ దేశాలలో పాల ఉత్పత్తిని అధికం చేయటానికి ఈ పరిశోధన ఉపయోగపడగలదని అమెరికా భావిస్తున్నది.

ఈ అయిదేళ్ళగ్రాంటుతో ఇండియన్ పశు సంపర్కక శాఖ శాస్త్రజ్ఞులు అనేక రకాల పశువులను పరిశీలన చేసి ఉష్ణ మండలంలో మనగలిగి ఎక్కువగా పాలు ఇయ్యగల వాటిని ఎన్నిక చేస్తారు. పొడ పశువులమీద ఉష్ణ ప్రదేశ వాతావరణం మానసికంగా, సంతాన ఉత్పత్తి రీత్యానూ కల్గించగల ప్రభావాన్ని వీరు పరిశోధిస్తారు. ఉష్ణ ప్రదేశాలలో ఉంచబడే పశువులకు పరిసరాల ప్రభావంలో ఎట్లా ఉంటుందో కూడా వీరు పరిశోధిస్తారు.

అమెరికా ఇండియాలో తన ఆహార పంటలను అమ్మగా చేకూరిన పి. యల్. 480 నిధులనుంచి ఈ విరాళం ఇస్తున్నది ఈ కార్యక్రమం క్రింద ఇచ్చే ధనం స్థానిక ద్రవ్యంలో మాత్రమే ఉంటుంది, కనుక దీనిని అమెరికాలో పరిశోధనకు గానుడాలర్ల లోకి మార్చుకొనే అవకాశముండదు.

అమెరికావ్యవసాయ శాఖశాలూకు విదేశీ పరిశోధన, సాంకేతిక విషయాల విభాగం వారు ఈ విరాళాలు ఇస్తారు.

షిల్లాంగ్, మార్చి 4

అస్సాం శాసన సభసమావేశమొకటి ఈ నెల మూడవ వారంలో జరుగుతుంది.

రాజ్య సభకు ముగ్గురు సభ్యులను ఈ సమావేశంలోనే ఎన్నుకుంటారు.

సువర్ణ శంషీర్ ఆస్తి స్వాధీనం

నేపాల్ ప్రభుత్వ చర్య

ఖాట్మాండూ మార్చి 4

పోలీసులు నిన్నటి రోజు నేపాల్ మాజీ ఉప ప్రధాని జనరల్ సుబరాణ శంషీర్, ఇతరులు 76 మంది గృహాలను సీలుచేసి, వారి ఆస్తిపాస్తులను స్వాధీనం చేసుకున్నారు.

మహేంద్ర రాజుకు వ్యతిరేకంగా జరిగిన చర్యలలో పాల్గొన్నారన్న ఆరోపణతో ప్రస్తుతం ఇండియాలో ప్రవాస జీవితం గడుపుతున్న ఈ 76 గురు 21 రోజులలోగా నేపాల్ కు తిరిగి రావలెనని, అట్లారాని పక్షంలో తమ ఆస్తిపాస్తులను పోగొట్టుకోవడమే కాక వారు ఇతర శిక్షలను ఎదుర్కొనవలసి ఉంటుందని నేపాల్ ప్రభుత్వం గత శుక్రవారం ఉత్తరువు చేసింది.

కాంగ్రెస్ పట్ల బొంబాయి ప్రజల అభిమానం

శ్రీ యస్. కె పాటిల్ ప్రశంస

బొంబాయి, మార్చి 4

ప్రస్తుత ఎన్నికలలో బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం నిలబెట్టిన అభ్యర్థులకు 7,88,206 వోట్లు లభించాయి పోలయిన మొత్తం వోట్లలో కాంగ్రెసుకు 50.15 శాతం వోట్లు వచ్చాయి.

కేంద్ర ప్రభుత్వ ఆహార వ్యవసాయ శాఖామంత్రి శ్రీ యస్. కె. పాటిల్ ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు శ్రీ కాను శంకర్ యాజ్ఞిక్‌లు సంయుక్తంగా నిర్వహించిన పత్రికా సమావేశంలో పై విషయాలను తెలియచేశారు.

బొంబాయి, నగర వాసులలో పరిదేశ్ కాంగ్రెసు సంఘం పట్ల అభివృద్ధి చెందుతున్న విశ్వాసం ఎన్నికలలో తేటతెల్లమైందని వారు చెప్పారు. మహారాష్ట్ర విధాన సభకు ఎన్నికైన 15 మంది మహిళలలో 5 లు గురు బొంబాయి నగరం ప్రతినిధులు కావడం గర్వించ తగ్గ విషయమని శ్రీ పాటిల్ అన్నారు.

శ్రీ యాజ్ఞిక్ గత రెండు ఎన్నికలలో పరిదేశ్ కాంగ్రెసు సంఘం నిలబెట్టిన అభ్యర్థులు సాధించిన ఓట్లవివరాలను తెలియ చేశారు.

1952 లో జరిగిన ఎన్నికలలో 4,00,705 వోట్లు, పోలయిన మొత్తంలో 45.92 శాతం రాగా, 1957 ఎన్నికలలో 5,07,059 వోట్లు, 47.93 శాతం లభించాయి.

కాంగ్రెసు అభ్యర్థుల విజయంతో నగరంలో మత తత్వ, ప్రాంతీయ శక్తులు పూర్తిగా నిర్మూలమైనట్లు శ్రీ పాటిల్ చెప్పారు. ముస్లింలీగు, జన సంఘం, కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులు ఘోర పరాజయం పొందినారని ఆయన అన్నారు. మత, కుల తత్వాలకు, భాషా విభేదాలకు ఎన్నికలలో స్థానం లేదన్న సంగతి దీని వల్ల తెలుస్తున్నదని కూడా ఆయన చెప్పారు.

రాజకీయ పక్షాల ప్రతినిధులతో నెహ్రూ సమావేశం

రంగూన్, మార్చి 4

బర్మా రాజకీయ పక్షాలప్రతినిధులతో సైనిక విప్లవ మండలి అధ్యక్షుడు నెహ్రూ నేడు సమావేశ మయినారు. ఈ సమావేశం రెండున్నర గంటల పాటు జరిగింది.

జనరల్ నెహ్రూతో రాజకీయ పక్షాల ప్రతినిధులు విందు వారగిరిలారు. తమ తమ పార్టీలతో సంప్రదించి తమ అభిప్రాయాలను తరువాత తెలియ జరుస్తామని ఆ ప్రతినిధు లన్నారు



రాష్ట్రపతి రోడ్డులో మహబూబ్ కాలేజీ విద్యార్థులు ట్రాఫిక్‌ను కంట్రోలు చేస్తున్న దృశ్యం

ఢిల్లీ జంతుప్రదర్శనశాలకి ఉత్తర అమెరికన్ జంతువులు

న్యూఢిల్లీ, మార్చి 4

ఈ నెల 1వ తేదీన పాలం విమానాశ్రయంలో అనేక రకాల జంతువులు వచ్చి దిగినవి "సోవా కాలంనుంచి మళ్ళీ ఎప్పుడూ లేనన్ని రకాల జంతువుల రవాణా" అని రాయబారి జాన్ కెనెత్ గాల్‌బ్రేత్ ఈ జంతువుల రాకను వర్ణించారు.

వాషింగ్టన్ నేషనల్ జూలాజికల్ పార్కు, బాస్టన్ ఫ్రాంక్లిన్ పార్కు జూ కలిసి ఇండియా జూలాజికల్‌కు బహుమతిగా ఈ జంతువులను పంపుతున్నవి వాషింగ్టన్ నగరానికి చెందిన ఫిలిప్ స్టెరన్ దంపతులు వీటిని ఇండియాకు తమ ఖర్చుతో పంపుతున్నారు రాయబారి గాల్‌బ్రేత్‌కి స్నేహితులైన స్టెరన్ దంపతులు ఎచ్చే శతదృతువులో ఇండియా రావాలనుకుంటున్నారు. పూర్వం అమెరికా విదేశాంగశాఖలో పబ్లిక్ ఎఫెర్స్ డిప్యూటీ అండర్ సెక్రెటరీ (ఉపమంత్రి) చేసిన శ్రీ స్టెరన్ ఆర్లింగ్టన్ (వర్జీనియా) లో ప్రచురణకర్త. 1952,1956లలో ఎడ్లాయ్ స్టీవెన్సన్‌కి ప్రచారంచేసినవారిలో శ్రీ గాల్‌బ్రేత్‌తోపాటు ఈయనా పాల్గొన్నారు.

ఈ జంతువుల రవాణాకు యోచనజరిగి దాదాపు ఆరు నెలలయింది. ఒకసారి రాయబారి గాల్‌బ్రేత్ ఢిల్లీ జూ చూడటానికివెళ్ళి అక్కడ కొన్ని జంతువులు లేకపోవటం గమనించారు. అమెరికాలో పులి, పనుగు లేని ఏ జూకీ నిండుతనం ఉండదు. కనుక వీటికి బదులు అమెరికన్ జంతువులను పరస్పరం ఇచ్చి పుచ్చుకొనదగునని భావించారాయన. ఇప్పుడు వస్తున్న జంతువులలో అమెరికాలో జఫలోబిల్ అనే ప్రాంతానికీ, పశ్చిమ ప్రాంతానికి చెందిన రెండు గేదెలు రెండు ఉత్తర అమెరికన్ రోదేళ్ళు (సరిహద్దు సాహిత్యంలో వీటికి ప్రముఖస్థానం ఉన్నది) రెండు ఓపోజమ్ జంతువులు, రెండు ప్యూమాస్, రెండు ఎర్ర నక్కలు, రెండు ఎలుగు బంట్లు (వీటిలో ఒకటి వెస్టు వర్జీనియా పశుసంవర్ధకశాఖ వారిచ్చినది), జంకా అనేక ఇతర జంతువులు ఉన్నవి. వీటిలో పైనిక టాంకులవలె ఉండే పోర్కుపైన్సు రెండు ఉన్నవి.

త్వరలో వీటిని న్యూఢిల్లీ జూకి బహూకరిస్తారు

అల్జీరియాలో హత్యాకాండ

ఒకే రోజున 36 మంది మృతి 75 మందికి గాయాలు

అల్జీరియా, మార్చి 4

దేశ వ్యాప్తంగా నిన్న అల్జీరియాలో జరిగిన హత్యాకాండలో మొత్తం 36మంది మరణించినట్టు, 75 మంది గాయపడ్డట్టు సైనికాధికారులు నేడిక్కడ తెలిపారు.

మృతి నొందినవారిలో 24 మంది, గాయపడినవారిలో 54 మంది ముస్లిములు,

స్టేట్ సైకిలింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు

కొండా వెంకట రంగారెడ్డికే బహుమతుల ప్రదానం

హైదరాబాద్, మార్చి 4

జాతి భవిష్యత్తు యువకులపై ఆధారపడి ఉన్నదనీ, యువకులలో క్రమశిక్షణ అవసరమని మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డి స్టేట్ సైకిలింగ్ ఛాంపియన్‌షిప్ బహుమతి ప్రదానోత్సవ సభలో అన్నారు

ఒకవైపు భారత భూభాగంపై చైనా దురాక్రమణ జరిపిందనీ, రెండవ వైపున కాశ్మీర్‌పై దురాక్రమణ జరిపిన పాకిస్తాన్ యుద్ధనినాదాలు చేస్తున్నదనీ ఈ సమయంలో దేశంలో యువకులలో ఐక్యత క్రమశిక్షణ అవసరమని శ్రీ రంగారెడ్డి పేర్కొన్నారు

తరువాత, ఆరు మైళ్ళు మూడు మైళ్ళు సైకిల్ పందాలలో గెలుపొందిన వారికి బహుమతులు పంచిపెట్టబడ్డాయి.

స్వర్గీయ ఆళ్వారుస్వామి తొలి వర్ధంతి ఉత్సవం

హైదరాబాద్, మార్చి 4

శ్రీ గోదాటి కాశాయణరావు అధ్యక్షతన శ్రీ ఆళ్వారుస్వామి ప్రథమ వర్ధంతి సభ సికింద్రాబాదులో జరిగింది.

శ్రీ ఆళ్వారుస్వామి [illegible] పనులు చేపడవలసిన అవసరాన్ని ఈ ఉత్సవాల ప్రత్యేకతను గురించి ప్రసంగించిన సికింద్రాబాదు [illegible] పార్టీ కార్యదర్శి శ్రీ సాంబమూర్తి అనేక పర్యాయాలు కారాగార శిక్ష అనుభవించిన ఆళ్వారుస్వామి ఆదర్శమైన [illegible] ఇవ్వాలని ప్రకటించారు

శ్రీ [illegible] తదితరులు [illegible] రాజమహేంద్రవరం గౌడ్ ప్రభృతులు కూడా ఈ సందర్భంలో మాట్లాడారు

చైర్మన్ పదవికి శ్రీ ఆలపాటి రాజీనామా

తెనాలి మునిసిపల్ కౌన్సిల్ ఆమోదం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

తెనాలి, మార్చి 4

తెనాలి మునిసిపాలిటీ అధ్యక్షుడు శ్రీ తవ్వ శ్రీరాములు అధ్యక్షతను ఈ నెల ఒకటవ తేదీ జరిగిన కౌన్సిల్ సమావేశంలో మునిసిపల్ చైర్మన్‌గా శ్రీ ఆలపాటి వెంకటరామయ్య తెనాలి పట్టణానికి, ప్రజలకుచేసిన సేవను [illegible] యాడి. చైర్మన్ పదవికి ఆయన సమర్పించిన రాజీనామాను ఆమోదించారు

సమ్మె చెల్లించని కారణంగా ముగ్గురు కౌన్సిలర్లు సభ్యత్వం కోల్పోయారని అధికారపక్షం మునిసిపల్ అధికారులు పక్షమై, అక్రమంగా రికార్డులను సవరించి ఆ సభ్యులు సమావేశంలో పాల్గొనేందుకు వీలుకల్గించారని కమ్యూనిస్టు పార్టీకిచెందిన కౌన్సిలర్ శ్రీ రాజు హైమారావు పాయింట్ [illegible] ఆరోపించారు

సభ్యత్వం రద్దుచేయడం [illegible] మునిసిపాలిటీ వివిధపక్షాల ఉత్తరువులు యివ్వవలసిందిగా [illegible] సమావేశంలో [illegible] అక్రమంగా అధ్యక్షత వహించిన శ్రీ శ్రీరాములు రూలింగు ఇచ్చారు, దానితో ఇద్దరు కౌన్సిలర్లు వాకౌట్ చేశారు.

[illegible]

[illegible] రాజమహేంద్రవరం [illegible] ప్రసంగిస్తూ [illegible] ఆళ్వారుస్వామి [illegible] ఇవ్వడం [illegible] పనులు [illegible] పిలుపునిచ్చారు

కాశ్మీర్ ఎన్నికలను బాయ్‌కాట్ చేయాలని డి. ఎన్. సి. నిర్ణయం

జమ్ము, మార్చి 4

కాశ్మీర్ లోయలో ఈ నెల 15 వ తేదీన జరగనున్న ఎన్నికలలో పాల్గొనరాదని మాక్రాటిక్ నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ నిశ్చయించింది.

జమ్ము రాష్ట్రపు ఎన్నికలలో ప్రభుత్వం "అక్రమాలు" జరిపిన ఫలితంగా, అసలు ఎన్నికలపైనే ప్రజలకు విశ్వాసం సడలినదని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ స్వారూప్ సరాఫ్ నేడొక పత్రికా ప్రకటన చేశారు

కాశ్మీర్ లోయలో ఎన్నికలు సక్రమంగా జరుగుతాయనే ఆశ పూర్తిగా అడియాశయినట్టు శ్రీ సరాఫ్ తమ ప్రకటనలో పేర్కొన్నారు. కాశ్మీర్ లోయలో డెమొక్రాటిక్ నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీకి స్థానాలకు పోటీ చేస్తున్నది.

ఢిల్లీలో అధిష్ఠాన వర్గ సభ్యులతో సి. బి. గుప్త చర్చలు

6 వ తేదీన యు. పి కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుని ఎన్నిక

న్యూఢిల్లీ, మార్చి 4

ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి. బి గుప్త ఈ రోజు దక్కన్ కాంగ్రెసు అధిష్ఠానవర్గ- సభ్యులలో లెజిస్లేచర్ పార్టీ నాయకుని ఎన్నికను గురించి చర్చించినట్లు తెలుస్తున్నది.

నాయకుని ఎన్నికకు ఉత్తర ప్రదేశ్ లెజిస్లేచర్ పార్టీ ఈ నెల 6 వ తేదీన సమావేశం కానున్నదని తెలుస్తున్నది, శ్రీ గుప్త ప్రధానమంత్రి నెహ్రూను హోంమంత్రి లాల్ బహదూర్ శాస్త్రిని, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డిని కలుసుకొని ఒక ఘంటసేపు చర్చలు జరిపినట్లు తెలుస్తున్నది.

ఎ.పి.సి సి. ఎన్నికల కమిటీ సమావేశం

వాయిదా

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 4

రేపు ఇక్కడ జరుగ వలసి ఉన్న ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ఎన్నికల సంఘం సమావేశం ఈ నెల 8 వ తేదీకి వాయిదా పడినది.

రాజ్య సభలో ఏర్పడే ఖాళీ స్థానాలకు కాంగ్రెసు అభ్యర్థులను నిర్ణయించేవిషయంపై ఈసమావేశంలో పరిశీలన జరుగుతుంది.

భూగర్భ పరిశోధనాలయ డైరెక్టరుగా డాక్టరు కృష్ణన్ నియామకం

హైదరాబాదు మార్చి 4

హైదరాబాదులో నెలకొల్పిన జాతీయ భూగర్భ పరిశోధనాలయానికి ప్రథమ డైరెక్టరుగా ప్రముఖ భూగర్భ పరిశోధకుడు డాక్టరు యం. యస్. కృష్ణన్ నియామకమయ్యారు

భారత భూగర్భవ పరిశోధనా శాఖ డైరెక్టరుగా కూడా శ్రీ కృష్ణన్ లోగడ పని చేశారు.

భారత దేశంలో ప్రప్రథమంగా ఏర్పడు తున్న భూగర్భ పరిశోధనాగారాన్ని శాస్త్రీయంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆవరణలో నెలకొల్పారు. ఈ పరిశోధనాలయ భవనానికి తగు స్థలాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది.

భూమ్యాకర్షణ శక్తికీ, భూకంపాలకూ గల సంబంధాలపైనా భూగర్భంలోని భౌతిక పదార్థాల పైనా కూడా ఈ లేబొరేటరీలో నమగ్ర పరిశీలన జరుపుతారు.

ఈ లేబొరేటరీని నిర్వహించేందుకై, భారత వైజ్ఞానిక పారిశ్రామిక పరిశోధనా శాఖ డైరెక్టరు జనరల్ ప్రొఫెసర్ యం. యస్. భాకర్ అధ్యక్షతన 11 మంది సభ్యులతో ఒక కార్యవర్గం ఏర్పాటయింది. ఈ కార్యవర్గంలో డాక్టరు కె.ఆర్. రామనాథన్, డాక్టర్ యస్ భగవంతం, డాక్టరు డి. ఎస్. రెడ్డి కూడా ఉన్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం అధ్వర్యంలో భూగర్భ పరిశోధనలు జరిగిన ఫలితంగానే, ఈ లేబొరేటరీ హైదరాబాద్‌లో నెలకొల్పడానికి నిర్ణయించారనియానివర్సిటికళాశాలలోనిజీవశాస్త్ర శాఖ ప్రధాన అధ్యాపకులు డాక్టరు యస్. శాలకృష్ణ తెలిపారు.

'సిద్ధాంతాలపై రాజీ ప్రసక్తిలేదు'

శ్రీరాజీవారాయణసింగ్ స్పష్టీకరణ

లక్నో, మార్చి 4

సోషలిస్టు పార్టీ సూత్రాలు, లక్ష్యాల విషయంలో యితరులతో రాజీపడే ప్రసక్తే లేదని, మనుగడకు ఐకమత్యం అత్యవసర మంటున్న నినాదంలో అర్థం లేదని సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ రాజీనారాయణ్ సింగ్ నిన్న యిక్కడ తెలిపారు.

సాధారణ ఎన్నికల ఫలితాల మూలంగా సోషలిస్టు పార్టీ స్థానంలో ఏవిధమైన మార్పు ఏర్పడలేదని, ఇది తమ పార్టీకి పరీక్షా సమయమో, లేక తమ పార్టీలో ఏర్పడిన సడ్డకతు చిహ్నామో భవిష్యత్తులోకాని నిర్ణయం కాదని శ్రీ సింగ్ పేర్కొన్నారు.

మనుగడ కోసం లక్ష్యాను సాధించండి అనే వినాదం అర్థరహితమైనదని ఆయన మరొకసారి అందరినీ హెచ్చరిస్తూ "ఎవరితో ఐక్యం కావాలి?" "దేనికొరకు ఐక్యం కావాలి?" అని ప్రశ్నించారు.

ఎన్నికలలో కలిగిన పరాజయం మూలంగా సోషలిస్టుపార్టీ నిగ్గుతేరిందనే సంగతి అందరూ గుర్తుంచుకోవాలని ఆయన తెలిపారు.

సోషలిస్టుపార్టీ సిద్ధాంతాలను విడిచి పుచ్చుదంకన్నా ఆ పార్టీ రద్దుచేయడమే మెరుగుగా ఉంటుందని ఆయన అన్నారు శ్రీసింగ్.

పార్టీ భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయించేందుకు లక్నోలో ఈనెల 15వ తేదీన సోషలిస్టుపార్టీ జాతీయమండలి సమావేశమౌతుందని ఆయన తెలియ చేశారు.

దేశవ్యాప్తంగా గిడ్డంగుల వారోత్సవాలు

వచ్చేనెల 16 నుంచి 22 వ తేదీ వరకు జరపాలని నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 4

ప్రజలతో ముఖ్యంగా ఉత్పత్తి దారులతో మరింత సన్నిహిత సంబంధాలను పెంపొందించే నిమిత్తం ఈ వచ్చేనెల 16వ తేదీనుంచి 22వ తేదీ వరకు దేశవ్యాప్తంగా గిడ్డంగుల వారోత్సవాలు జరపాలని నిర్ణయం జరిగింది.

పరుకులనుని ల్వచేయటంలోను వాటి వర్గీకరణ, మొదలైన సవాటిని శాస్త్రీయ పద్ధతులలో జరపటాన్ని ఈ ఉత్సవాల సందర్భంగా ప్రజలకు విశదీకరించటం జరుగుతుంది.

కేంద్ర గిడ్డంగుల కార్పొరేషన్ దేశంలోని వివిధ ప్రాంతాలలో ఇంత వరకు 58 గిడ్డంగులను నెలకొల్పినది.

ఈ గిడ్డంగులలో 65 రకాల వ్యావసాయికోత్పత్తులను శాస్త్రీయ పద్ధతులలోని ల్వచేసేందుకు వీలుఉన్నది.

కాశేశ్వరరావు మృతికి 'కళాసేవ' సంతాపం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 4

శ్రీయుత యం.రామారావు అధ్యక్షతన ఈరోజు "కళాసేవ" సాంస్కృతిక సంస్థ సమావేశం జరిగింది. శాసన సభాధ్యక్షుడు అయ్యదేవర కాశేశ్వరరావు మరణానికి గాఢ సంతాపాన్ని తెలియచ్చుకూ, వారి కుటుంబానికి తమ సానుభూతిని తెలియజేస్తూ ఒక తీర్మానాన్ని సమావేశంలో ఆమోదించారు.

ఈ సందర్భంలో ప్రసంగించిన శ్రీ రామచంద్రరావు కుమారి చేకూరి హైమవతి, కాశేశ్వరరావు శాసన సభాధ్యక్షులుగా అనేక సన్ సాంప్రదాయాలను నెలకొల్పారనీ వ్యక్తిగా, రాజకీయ నాయకుడుగా న్యాయవాదిగా, సాహితీవేత్తగా వంతులుగారు దేశానికి అనర్గళ సేవ చేశారని పేర్కొన్నారు.

ఉమ్మడి మార్కెట్ వ్యవసాయ ఒప్పందం వల్ల ఫలితం శూన్యం

బ్రిటన్ రైతుల జాతీయసంఘం తీర్మానం

ప్రస్తుత సభ్యులకు ఉపయోగకరంగా ఉండేలా ఈ విధానం రూపొందించ బడ్డందున అది బ్రిటన్ అవసరాలను తీర్చలేక పోయిందనుటలో ఆశ్చర్యం లేదని ఒకప్రకటనలో ఈ సంఘం పేర్కొన్నది.

సాధారణ వ్యవసాయ నిధికి అర్థిక స్తోమత్తుచే కూర్పుట కొరకు ధరలను పాత్సహించుటకు మార్కెట్ ధీధుల వెంట విశాల విశ్వాసన్న వియం ధాలా చుట్టుతిరిగే వద్దతిని ఈ విధానం బడ్జట్‌లో కొంత భాగం గానీ పూర్తిగా గానీ అదాయానికి దెబ్బ తీస్తుందనీ, కానీ, దిగుమతి విధానం ఏ మాత్రం ఖర్చులు భరించ వలసింది కాదని కర్టర్ సంఘం తన ప్రకటనలో తెలియ చేసింది.

జమ్ము, కాశ్మీరు కొత్త అసెంబ్లీ

వివిధపార్టీ బలాబలాలు

న్యూఢిల్లీ, మార్చి 5

జమ్ము, కాశ్మీర్ లో 19 నియోజక వర్గాలు, ఇతర రాష్ట్రములతో పోలింగు జరుగవలసిన ఏడు నియోజక వర్గములు తప్ప దేశమంతటా వోట్ల లెక్కింపు పూర్తయింది.

తప్పటి వరకు ఫలితాలు ప్రకటించబడిన 2904 స్థానాలలో కాంగ్రెస్ 1,768, స్థానాలను, స్వతంత్రులు 167 కమ్యూనిస్టులు 158, ప్రజా సోషలిస్ట్ పార్టీ 149 జనసంఘ 115 స్థానాలను సంపాయించారు.

జమ్ము కాశ్మీర్‌లో యిప్పటి వరకు 58 స్థానాల ఫలితాలు ప్రకటించ బడగా 55 స్థానాలను నేషనల్ కాన్ఫరెన్స్ సంపాయించింది.

గత జనరల్ ఎన్నికలతో పోల్చి చూస్తే కొన్ని రాజకీయ పార్టీల బలం క్రింది విధంగా ఉన్నది,

	1957	1962
కాంగ్రెస్	1919	1768
కమ్యూనిస్ట్	107	158
జనసంఘం	46	115
పి. యస్ పి	188	149
హిందూమహాసభ	—	8
సోషలిస్ట్ పార్టీ	—	59

పంజాబ్ రాష్ట్రంలో పౌరవిమానయాన సౌకర్యాల అభివృద్ధి

పెక్కువిమానాశ్రయాల నిర్మాణానికి దశలవారీ పథకం

చండీగడ్, మార్చి 4

పంజాబు రాష్ట్రంలోని అన్ని జిల్లాలకూ పౌరవిమానయాన సౌకర్యాన్ని కలిగించే నిమిత్తం దశలవారీ కార్యక్రమం క్రింద పెక్కు విమానాశ

ఆకాశవాణి

మంగళవారం
6 3 62

హైదరాబాద్ -ఎ

405 4 మీ (640 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 భక్తి రంజని; (విజయవాడ నుండి రిలే) 6-55 కార్యక్రమ వివరణ 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ (విజయవాడ నుండిరిలే) 7-30 విజయవాడ వలె 8-00 ఆంగ్లమునవార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30పాండురంగవరాలే సితార్ 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు 12-10 ఉన్నత పాఠశాలలకు(ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 గానీబృందం భజన్ 1-15 కె. ఎమ్. జేగే తుమ్రీ, దాద్రా 1-30 వాద్యగోష్ఠి నిలయ విద్యాంసులు 1-50 తెలుగులో వార్తలు 2-00 హైదరాబాద్ -బి వలె 2-10 ఉర్దూలో వార్తలు 2-20 హైదరాబాదు బి వలె2-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 సాహిత్య నందిని 6-30 నగరవాణి 7-00 తెలుగులో వార్తలు 7-15 మరాఠీ భోతలకు 7-30 సుగం సంగీత్ 7-45 రేడియో వార్తావాహిని 7-55 విరామ సంగీతం 8 ప్రగతి కే చరణ్; హమారీ పంచాయితీ జబ్ కౌర్ అబ్ ప్రసంగము (హిందీ) 8-10 విరామ సంగీతం 8-15 భోతల ఉత్తరాలకు జవాబులు 8-25 విరామ సంగీతం 8-30 శ్రుతిసుధ 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 పాండురంగ వరాలే సితార్ 9-45 గ్యానీ బృందం భజన్ 10 00 కె. ఎమ్. జేగే: తుమ్రీ 10-10 పాండురంగ వరాలే, సితార్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి

60 12 మీ (4990 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె 7-45 ప్రసార సమాప్తి

ప్రసారము 1 (తరువాయి)

42 02 మీ (7140 కిలోసై)

8 00 హైదరాబాద్ ఎ వలె 8-45 ప్రసార సమాప్తి

42 02 మీ (7140 కిలోసై)

మ॥ 11-40 హైదరాబాద్ ఎ వలె 12-10 ఎస్.ఎస్. శ్రీనివాసన్; వేణువు 12-30 హైదరాబాదు ఎ వలె 2-00 కె. నటరాజన్ 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60 12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-45 హైదరాబాద్ ఎ వలె8-00లయచిత్రం ఆదికాళం 8-15 హైదరాబాద్ ఎ వలె 9-15 కె నటరాజన్ 9-30హరికథ(విజయవాడ నుండి రిలే) 10-30వాతావరణ సూచన ప్రసారసమాప్తి.

విజయవాడ

357 1 మీ (840 కిలోసై)

ఉ॥ 6 30 శుభోదయం 6-35 భక్తి రంజని 6 55 ప్రసార విశేషాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ 7-30 అంబటిపూడి శ్రీరామమూర్తి వయొలిన్ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి

మ॥ 11-30 శాస్త్రీగానము 11-40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాదు నుండి రిలే) 12-10 లలితసంగీతం 12-30 కార్మికుల కార్యక్రమము(హైదరాబాద్ నుండి రిలే) 1-00 పేరంటం స్త్రీల కార్యక్రమం 1-30 లలిత సంగీతం 1-50 తెలుగులో వార్తలు 2-00 ప్రసార సమాప్తి

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 సాహిత్య నందిని సాహిత్య కార్యక్రమము (హైదరాబాదు నుండి రిలే)6-30 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-45 రేడియో వార్తావాహిని (హైదరాబాద్ నుండి రిలే) 8-00అంబటి శ్రీరామచంద్రమూర్తి వయొలిన్8-30 ఉభయకుశలోపరి శ్రోతల ఉత్తరాలకు జవాబులు 8-45 ఫిల్మ్‌సంగీతం 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ప్రకటింపబడును 9-30 సుగ్రీవ మైత్రి హరికథ 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి

స్వతంత్ర పార్టీలో చేరటం లేదు

హైదరాబాదు, మార్చి 4

ప్రజా స్వామ్య సిద్ధాంతాలతోను నెహ్రూ నాయకత్వంతోనూ పరిపూర్ణ విశ్వాసం వున్నవారు గాన, స్వతంత్ర పార్టీలో చేరాలనే సంకల్పం తనకు ఎప్పుడూ లేదని ఎం. ఎల్ ఏ. ఇండిపెండెంటు సభ్యులు అయిన శ్రీ సిద్దయ్య తెలియజేస్తున్నారు

ముస్లింలీగ్‌తో పొత్తే కాంగ్రెస్ ఓటమికి కారణం

కేరళ లోక్‌సభ ఫలితాలపై పి. సి. సి. అధ్యక్షుని వ్యాఖ్య

తిరువనంతపురం, మార్చి 3

లోగడ ముస్లింలీగుతో ఏర్పరచుకొన్న ఒడంబడిక గొప్ప రాజకీయ తప్పిదమనీ దాని మూలంగా లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ మలబార్ ప్రాంతంలో విపరీతంగా నష్టపడడం జరిగిందని కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు శ్రీ సి కె గోవిందన్ నాయర్ నేడు చెప్పారు.

1960 వ సంవత్సరంలో రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికల తర్వాత ముస్లింలీగ్ కు అంత ఎక్కువ ప్రాముఖ్యం యిచ్చివుండ కూడదనీ, లీగుకు అధికారం సంక్రమించినందువే దాని పరిస్థితి చాలా అభివృద్ధి చెందినదని ఆయన అన్నారు

కాంగ్రెస్‌కు జరిగిన ఓటమిని ఎదుర్కొనక తప్పదని కూడా ఆయన అన్నారు.

సాధారణ ఎన్నికల మూలంగా రాష్ట్ర రాజకీయ పరిస్థితిలో మార్పు రానక్కరలేదనీ, ప్రస్తుత అధికారంలో ఉన్న కాంగ్రెస్ - ప్రజా సోషలిస్టు మిశ్రమ మంత్రివర్గం ఎందువల్ల పూర్తి కాలం అధికారంలో ఉండరాదో తనకు అర్థం కావడంలేదని శ్రీ నాయర్ అన్నారు.

ఎన్నికల ఫలితాల దృష్ట్యా మతతత్వ పార్టీల నిర్మూలనకు కమ్యూనిస్టులతో సమాధాన పడడం మంచిదేనా? అన్న ప్రశ్నకు కమ్యూనిస్టు పార్టీ జాతికి ద్రోహకరమైనదని లీగు ప్రతీపశక్తుల కూడలి అని తాను భావిస్తున్నట్లు శ్రీ నాయర్ చెప్పారు.

జాతి విద్రోహకర శక్తులు, ప్రతీప శక్తులతో కాంగ్రెస్ ఏవిధమైన అంగీకారం కుదుర్చుకొనేందుకు ఇష్టపడదని కూడా ఆయన చెప్పారు.

వైష్ణవ మతాధిపతుల ఆదేశాన్ని ప్రస్తావించి వారు తమ అభిప్రాయం వ్యక్తం చేసేందుకు ఎవ్వరూ అడ్డుపడజాలరని శ్రీ నాయర్ పేర్కొన్నారు

ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీ ముస్లిం లీగుతో చేతులు కలుపడం జరిగిందనీ, లీగులోని యువకవర్గాలు కమ్యూనిస్టుపార్టీలో చేరుతున్నారని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు చెప్పారు.

ముస్లిం యువక వర్గాలను ప్రతిఘటించడంలో కాంగ్రెస్ విజయం పొందలేకపోయిందనికూడా ఆయనఅన్నారు.

రాజ్యసభ ఎన్నికలగురించి చర్చించేందుకుగాను ప్రదేశ్ కాంగ్రెస్ ఎలక్షన్ కమటీ ఈ నెల 6 వ తేది సమావేశ మౌతుందని శ్రీ నాయర్ చెప్పారు.

శ్రీ నాయర్ ఉపన్యసించిన పత్రికా సమావేశంలో కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ సి. యం. స్టీఫెన్ హాజరైనారు.

పోలయిన వోట్ల దృష్ట్యా కాంగ్రెస్ తన శక్తిని విలవరించు కోవడమే కాక 1857 లో జరిగిన ఎన్నికలన్నీ ఎక్కువ వోట్లు సంపాదించినట్లు శ్రీ స్టీఫెన్ చెప్పారు.

కాంగ్రెస్ హైకమాండ్ పిలుపుపై ఉపముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్ అనుకోకుండా నేడు ఢిల్లీ వెళ్లారు.

కేరళ లోక్‌సభ ఎన్నికల ఫలితాలు గురించి ఆయన హైకమాండ్‌లో చర్చిస్తారు. శ్రీ శంకర్ ఢిల్లీ వెళ్ళేముందు శ్రీ గోవిందన్ నాయర్‌తో సంభాషణలు జరిపారు.

మరికొన్ని లోక్‌సభ ఫలితాలు

ఉత్తర ప్రదేశ్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ప్రేమ్‌కిషన్ ఖన్న తన ప్రధాన ప్రత్యర్థి శ్రీ కబీర్ షా (పి. ఎస్ పి) సుమారు 14,500 ఓట్ల మెజారిటీతో లోక్‌సభకు ఎన్నికయ్యారు.

బిహార్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ మహమ్మద్ యూసఫ్ తన ప్రధాన ప్రత్యర్థి శ్రీ నాగేంద్ర నాథ్ పథక్ (జన) పై 85,711 ఓట్ల మెజారిటీతో లోక్‌సభకు ఎన్నికయ్యారు.

మహారాష్ట్రలోని కొలాబా నియోజక వర్గంనుంచి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ బి.ఎస్. దిగే లోక్‌సభకు ఎన్నికయ్యారు.

మహారాష్ట్రలోని కరాడ్ నియోజక వర్గంనుంచి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ డి ఆర్. చావన్ లోక్‌సభకు ఎన్నికయ్యారు.

పరిశాంతప్రచార కమిటీ

హైదరాబాదు, మార్చి 4

పడబజారులోని ప్రజలంతా కలసి మొన్నటి ఉదయం ఒక సమావేశమై ప్రశాంతవాతావరణ ప్రచార నిమిత్తం శ్రీయుతులు కె. కె. నరహరిరావు, ఎం ఎ రషీద్, బొడ్డు సత్యనారాయణ అహమద్ మొహిద్దీన్. ఫైజుముల్లా, ఇ. డి. సత్యనారాయణ, క్వాజా దిల్వారుద్దీన్ ఎస్. వెంటయ్య, అహమద్ షరీఫ్ కలసి ఒక కమిటీగా ఏర్పడ్డారు

క్రితం నెల 25 తేదీనుండి ఎన్నికలు జరిగినప్పటినుండి యిక్కడ వాతావరణం అంతఅనుకూలంగా లేనందున పైకమిటి ఏర్పడింది శ్రీ ఎర్రం సత్యనారాయణ, పైకమిటీ కలసి ప్రజలకు యీ విషయమై ఒక విన్నపం చేశారు

నిరాయుధీకరణపై నెహ్రూ, క్రుశ్చెవ్ 'తప్పమేఘాలం'

లండన్, మార్చి 4

నిరాయుధీకరణపై త్వరలోనే జరుగనున్న సమావేశ ప్రాధాన్యతపై ప్రధాని నెహ్రూ వెల్లడించిన అభిప్రాయాలపట్ల సోవియట్ ప్రధాని క్రుశ్చెవ్ సంతోషం తెలిపినట్టు మాస్కో రేడియో నిన్న ప్రకటించింది.

గత నెల 28వ తేదీన క్రుశ్చెవ్ ప్రధాని నెహ్రూకు సందేశం పంపుతూ ఈ చర్చలలో అత్యంత బాధ్యతగల అగ్రరాజ్యాల నాయకులందరు పాల్గొనాలన్న నెహ్రూ సూచనపట్ల సంతృప్తిని తెలిపారని కూడా రేడియో ప్రకటించింది.

మానవాళి మనుగడ దృష్ట్యా సంపూర్ణ నిరాయుధీకరణపై త్వరలోనే ఒప్పందంకు రావాలన్న విషయంపై ప్రధాని నెహ్రూ ప్రకటన పట్ల సోవియట్ ప్రజలు హర్షాన్ని తెలిపారని కూడా క్రుశ్చెవ్ ఆ లేఖలో వివరించారు.

రాజభవనం

హైదరాబాద్, మార్చి 4

శ్రీయుతులు కొండాలక్ష్మణబాపూజీ, అబూయూసఫ్ యీ ఉదయం గవర్నరు గారిని కలసి కొన్నారు.

రాజభవనంలోని ఇండియన్ రెడ్ క్రాసు సొసైటీ నిర్వాహక సభకు గవర్నరుగారు అధ్యక్షత వహించారు.

ముస్లిం లీగ్ రద్దుపై సమాలోచనలు

పాటిల్ ఆశాభావం

బొంబాయి, మార్చి 4

సమాలోచనల ద్వారా అంగీకారంతోనే ముస్లిం లీగ్ ను రద్దు చేయటానికి పూర్తిగా అవకాశాలున్నాయని కేంద్ర మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ నేడిక్కడ ప్రకటించారు.

ఈ సంకల్పంతోనే తాను బొంబాయిలో సంప్రదింపులు జరుపుతున్నానని ఆ విషయ ప్రదం కాగలవని ఆశిస్తున్నానని శ్రీ పాటిల్ విలేఖరుల గోష్ఠిలో పేర్కొన్నారు.

ఈ దేశంలో భారత రాజకీయ రంగంలో ముస్లింలీగ్ తలెత్తడం నావిశ్వకరమని ఆయన అన్నారు

బీహార్ ముఖ్యమంత్రి శ్రీ ఢిల్లీ పయనం

పాట్నా, మార్చి 4

బీహారులో నూతన ప్రభుత్వ స్థాపనపై కాంగ్రెస్ అధ్యక్షునితో చర్చించే నిమిత్తం ముఖ్యమంత్రి పండిట్ వినోదానంద ఝా నేడు ఢిల్లీ వెళ్ళినట్టు తెలుస్తున్నది.

ఇతర మంత్రులు శ్రీ యుతులు సత్యేంద్ర నారాయణ సిన్హా, భోలా పాస్వాన్, బీర్‌చంద్ పటేల్ కూడా శ్రీ ఝాతోపాటు ఢిల్లీ వెళ్ళారు.

బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు శ్రీ ఎ. క్యు అన్సారి, మంత్రి వర్గ వ్యతిరేక వర్గ నాయకులు శ్రీ కె. బి. సాహే, శ్రీ మహేశ్ ప్రసాద్ సిన్హా ఈ నెల ఒకటవ తేదీనే ఢిల్లీ వెళ్ళారు.

పాకిస్థాన్ నూతన రాజ్యాంగం

నియంతృత్వ పూరితం

కాశ్మీర్ ప్రధాని వ్యాఖ్య

శ్రీనగర్, మార్చి 4

"ప్రజాస్వీకం అభిప్రాయాలను ప్రకటించే స్వేచ్ఛలేని నియంతృత్వం" అని పాకిస్థాన్ నూతన రాజ్యాంగాన్ని కాశ్మీర్ ప్రధాని శ్రీ బక్షీ గులాం మహమ్మద్ నేడిక్కడ అభివర్ణించారు.

పాకిస్థాన్ అధ్యక్షుడు అధికారాలన్నిటిని తన హస్తగతం చేసుకొన్నాడనీ, అది నియంతృత్వం మినహా మరేమి కాదనీ కాశ్మీర్ ప్రధాని విమర్శించారు.

ఆల్విన్ ఫ్యాక్టరీలో అధికారుల 'బందిఖానా'

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ మార్చి 4

హైదరాబాద్ జిల్లా పోలీస్ సూపరింటెండెంటు, డిప్యూటీ కలెక్టరు మొదలైన అధికారులు, సనత్‌నగర్ ఆల్విన్ మెటల్ వర్క్స్ ఆవరణలో గంటలపాటు ఉండిపోవలసిన పరిస్థితి ఏర్పడింది.

ఆల్విన్ మెటల్ వర్క్స్ కార్మికుని ఒకనిని బదలీ చేసినందుకు నిరసనగా మిగతా వారు నేడు ఉదయం సమ్మె ప్రారంభించి కర్మాగారం ముందు ప్రదర్శనలు చేశారు. ప్రదర్శకులను శాంతి పరుద్దామనే తలంపుతో జిల్లా అధికారులు నేటి ఉదయం గం॥ 10లకు అచ్చటకు వెళ్ళి కర్మాగారం ఆవరణలో ప్రవేశించారు. వారిని తిరిగి బయటకు రానివ్వకుండా కార్మికులు గేటు తలుపులను మూసివేశారు.

జిల్లా కలెక్టరు శ్రీ వాసుదేవరావు సాయంత్రం గం. 3 లకు వెళ్ళి కార్మికులను శాంతపరచిన తరువాతగానీ గేటు తలుపులు తెరువలేదు.

మేనేజరు గదిపై కార్మికులు రాళ్ళు రువ్విన ఫలితంగా సిబ్బందిలో ఒకరికి గాయాలు తగిలాయి.

ఈ విషయంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

'ఏదిఏమైనా కేరళలో మిశ్రమ ప్రభుత్వం కొనసాగటం తథ్యం'

ముఖ్యమంత్రి) ధానుపిళ్ళే దృఢ విశ్వాసం

మదురై, మార్చి 4

కేరళ మంత్రివర్గ గడువు పూర్తయే వరకూ, రాష్ట్రశ్రేయస్సు దృష్ట్యా ప్రస్తుత మిశ్రమ ప్రభుత్వమే కొనసాగి తీరుతుందిఅని ముఖ్యమంత్రి పట్టంథాను పిళ్ళై నేడిక్కడనొక్కి వక్కాణించారు

ఉపముఖ్యమంత్రి శ్రీ శంకర్ ఢిల్లీ పర్యటనాన్ని పి. టి ఐ. విలేకరి శ్రీ పిళ్ళై దృష్టికితేగా, ఆయనవయనం విషయం తనకు తెలియదనీ, తాను నేటి ఉదయమే ట్రివేండ్రం నుంచి బయలు దేరానని అన్నారు

కాంగ్రెస్ అధిష్ఠాన వర్గంతో శ్రీ శంకర్ జరిపే చర్చల ఫలితం ఏమైనప్పటికీ, ప్రస్తుత ప్రభుత్వం కొనసాగుతుందనే తన పరిగాఢ విశ్వాసమని ఆయన అన్నారు.

త్యాగరాజ కళాశాల వార్షికోత్సవాలకు అధ్యక్షత వహించేందుకై శ్రీ పటం థానుపిళ్ళై నేడిక్కడకు వచ్చారు.

అణ్వాస్త్ర పరీక్షల నిషేధ సందికి రెండు నెలల గడువు

లేకుంటే వాయుమండలంతో తిరిగి పరీక్షలు ప్రారంభించగలమని క్రుశ్చేవ్‌కు కెన్నెడి హెచ్చరిక

వాషింగ్‌టన్, మార్చి 4

కంట్రోళ్ళతో కూడిన అణ్వస్త్ర పాటవపరీక్షల నిషేధసందిని రెండు నెలలలోగా పూర్తిచేసుకోవాలని లేదా అమెరికా వాయుమండలంలో కొత్తగా పరీక్షలను ప్రారంభం చేయగలదని ప్రెసిడెంట్ కెన్నెడీ సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్‌కు హెచ్చరించారు

శ్రీ కెన్నెడి మొన్న రాత్రి దేశప్రజలందరికీ టెలివిజన్‌లో ఒక సందేశమిస్తూ అంతర్జాతీయ తనిఖీతోకూడిన అణ్వస్త్ర పాటవపరీక్షల నిషేధానికి శ్రీక్రుశ్చేవ్ అంగీకరించిన పక్షంలో దానినిషయంలో ఒక తుది ఒప్పందంపై సంతకాలుచేసే నిమిత్తం, జినీవాలో తనతోను బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ మాక్మిలన్‌తోను ఒక శిఖరాగ్ర సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవచ్చునని కూడా కెన్నెడి సూచించారు

కాశ్మీర్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ ఎన్నిక

జమ్మూ, మార్చి 4

కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ నిన్న సాయంత్రం ఎన్నికలలో మరొక సీటు గెలుచుకున్నది. అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ శ్రీ యం. అయూబ్‌ఖాన్ ఎన్నికయ్యారు.

లోహియా ఆత్మవిచారం

ఘోర పరాజయాన్ని కలలోనైనా ఊహించలేదట

లక్నో, మార్చి 4

పూల్‌పూర్ నియోజకవర్గం నుంచి లోక్‌సభకు పోటీచేసి ప్రధాని నెహ్రూచే ఓడించబడిన సోషలిస్టునాయకుడు డా॥ రామ్‌మనోహర్ లోహియా, నిన్న ఒకప్రకటన చేస్తూ, ఇలా పేర్కొన్నారు.

ఇంత ఘోర పరాజయం నాకు సంభవిస్తుందని నేను భావించలేదు గెలిచినా ఓడినా మహా అయితే 10000 వోట్ల కంటె తేడాఉండదని అనుకున్నాను. పూల్‌పూర్ నియోజకవర్గం ఎన్నికలలో అనేక గమ్మత్తులు జరిగాయి. నాకు ఎక్కువగా బాధ కలిగించిన విషయం మొత్తంమీద జనరల్ ఎన్నికల ఫలితమేమన విధానంలోనే ఎదైనా దోషంఉన్నదా లేక అవిధానాన్ని అమలు చేయడంలో ఏమైనా దోషం ఉన్నదా, లేక కాలగతియే తప్పనడక నడుస్తున్నదా అన్న ప్రశ్నలు ఇప్పుడు నన్ను ఎదుర్కొంటున్నవి.

మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్‌తో పి. యస్. పి. పొత్తు కలవదట

భోపాల్, మార్చి 4

మధ్యప్రదేశ్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే విషయంలో పి. యస్. పి కాంగ్రెస్‌తో పొత్తుకలవబోదని, మధ్యప్రదేశ్ పి. యస్ పి సంయుక్త కార్యదర్శి శ్రీ కె. యస్. ప్రధాన్ నిన్న ఇక్కడ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

పారిశ్రామికాభివృద్ధిలో మందకొడితనం

ప్రభుత్వ ఉదాసీనతే కారణమని బిర్లా విమర్శ

బొంబాయి, మార్చి 4

ప్రభుత్వ పాలక వర్గాలలో శీఘ్రగతిని పనులు సాగించాలన్న ఆసక్తి లోపించిన కారణంగా, దేశంలో పారిశ్రామికాభివృద్ధి మందగమనంలో సాగుతున్నదని ప్రముఖ పారిశ్రామిక వేత్త స్వర్గీయ సేఠ్ వాలాచంద్ హీరాచంద్ శిలా విగ్రహానికి నిన్న యిక్కడ ఆ విష్కరణ జరిపిన సందర్భంలో సుప్రసిద్ధ పారిశ్రామిక వేత్త శ్రీ జి డి బిర్లా అన్నారు

కేంద్రం అనుమతి లేనిదే ఏ చిన్నపని జరుగడానికి వీలులేని పరిస్థితులు దేశంలో ఏర్పడుతున్న దంని తాను ఏ విధంగా భావిస్తున్నట్లు ఆయన చెప్పారు

విదేశ మారకం, విద్యుచ్ఛక్తి, బొగ్గు, రవాణా సౌకర్యాలలో ఏర్పడిన చిక్కుల మూలంగా మూడవ ప్రణాళిక విజయవంతం కావడం కష్ట సాధ్యమని శ్రీ బిర్లా పేర్కొన్నారు.

ప్రధాని నెహ్రూ, కేంద్రంలో ఇతర మంత్రులు సైతం ఈ చిక్కులను గుర్తించినప్పటికీ, వారు నిస్సహాయస్థితిలో ఉన్నట్లు కనబడుతున్నదని ఆయన అన్నారు

కొత్త ప్రభుత్వం ఏర్పాటుతో ఈ పరిస్థితి మెరుగు పడవచ్చునని తాను ఆశిస్తున్నట్లు శ్రీ బిర్లా పేర్కొన్నారు

సేఠ్ వాలాచంద్ హీరాచంద్‌కు జోహార్లు అర్పిస్తూ, ఆయన లాంటి కార్యశూరులు నేడు దేశంలో ఎవైనా అవసరమని శ్రీ బిర్లా చెప్పారు

మహారాష్ట్ర గవర్నర్ శ్రీ ప్రకాశ్, ఇతర పారిశ్రామిక ప్రముఖులు ఈ సభకు హాజరైనారు

పారిశ్రామిక రంగంలో స్వర్గీయ హీరాచంద్ కృషిని ప్రశంసిస్తూ స్వతంత్ర పార్టీ చాయకుడు శ్రీ సి రాజగోపాలాచారి, మధ్యప్రదేశ్ గవర్నర్ శ్రీ హెచ్ వి. పటాస్కర్ ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షుడు శ్రీ పి టి. కృష్ణమాచారి మొదలగు ప్రముఖులు సందేశాలు పంపారు.

కెన్నెడి సతీ భారత పర్యటన

ఈ నెల 12వ తేదీన ఢిల్లీకి ఆగమనం

వాషింగ్‌టన్, మార్చి 4

అమెరికా అధ్యక్షుని భార్య శ్రీమతి జాక్వెలిన్ కెన్నెడి భారత పాకిస్థాన్ దేశాల పర్యటన సందర్భంలో ఈ నెల 12వ తేదీ ఉదయం, న్యూఢిల్లీ చేరుకుంటారని వైట్ హౌస్ ఒకప్రకటనలో తెలియజేసింది

కాళేశ్వరరావుమృతికి రాష్ట్రపతి సంతాపం

రాష్ట్ర అసెంబ్లీస్పీకరు శ్రీ ఎ. కాళేశ్వరరావు ఆకస్మిక మరణానికి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ సంతాపం తెలిపారు.

కీర్తిశేషులు శ్రీ కాళేశ్వరరావు దత్త పుత్రుడు డాక్టర్ మోహన్ రావుకు రాష్ట్రపతి సంతాప సందేశం పంపుతూ యిలా అన్నారు.

"నిస్వార్థ ప్రజాసేవకుడు, రాజకీయ యోధుడు శ్రీ కాళేశ్వరరావు ఆకస్మిక మరణంవల్ల దేశానికి ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్‌కు తీరని నష్టం వాటిల్లినది. తెలుగు, ఉర్దూ సాహిత్య అకాడెమీ అధ్యక్షుడుగాను, రాష్ట్ర అసెంబ్లీ స్పీకరుగాను ఆయన చేసిన సేవలు చిరస్మరణీయాలు"

ఉపరాష్ట్రపతి

ఆంధ్ర రాజకీయ రంగంలో అర్ధశతాబ్దంపాటు ప్రముఖస్థానాన్ని అలంకరించిన శ్రీ కాళేశ్వరరావు ఆకస్మికంగా మరణించారన్న వార్తనట్లు కలవరం చెందానని ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ తన సంతాప సందేశంలో పేర్కొన్నారు

మహారాష్ట్ర, కేరళ గవర్నర్లు కేంద్ర హోంశాఖా మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ సి రాజగోపాలాచారి, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డికూడా సంతాప సందేశాలు పంపారు.

కాళేశ్వరరావు మృతికి సంతాపం

బెంగుళూరు, మార్చి 3

మైసూరు విశ్వవిద్యాలయం తెలుగు సంఘం ఆధ్వర్యంలో జరిగిన సంతాప సభలో, కీ. శే. అయ్యదేవర కాళేశ్వరరావు వివిధ రంగాలలో ఆంధ్రులకు చేసిన సేవను కొనియాడారు.

మైసూరు విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధ్యక్షుడు ప్రొఫెసర్ కె. సుబ్బరామప్ప సభకు అధ్యక్షత వహించారు.

ఆగ్నేయ ఆసియా రక్షణ కూటమి

పటిష్ఠంచేయాలని థాయ్‌లాండ్ మంత్రి సూచన

వాషింగ్టన్, మార్చి 3

ఆగ్నేయా సియా రక్షణ కూటమిని పటిష్ఠం చేయాలనే విషయంపై అమెరికా ఎరికోలనలు జరపాలని థాయ్‌లాండ్ విదేశాంగ మంత్రి థానట్ కోయిస్ అభ్యర్థించారు

రక్షణ కూటమిలోని ఎనిమిది దేశాలు అంగీకరించి నప్పటికీ కనూచిట్టు చూపుతూ ఎదుర్కోవడానికి అనువుగా ఒప్పందాన్ని సవరించుకోవాలని తాను సూచించానని అమెరికా విదేశాంగమంత్రి డీన్ రస్క్‌తో ప్రసంగించిన అనంతరం కోయిస్ తెలియజేశాడు.

ఆరుకోణాల ఎర్పాటుకు థాయ్‌లాండ్ విదేశాంగ మంత్రి అమెరికా వచ్చారు

ప్రకటన

1962 వ సంవత్సరం మార్చి, ఏప్రిల్ నెలలలో జరుగవలసిన తెలంగాణా ప్రాంతం ప్రభుత్వ కంపౌండర్ల (అనుబంధపు) పరీక్షలు 2-4-62 నుంచి 4-4-62 వరకు హైదరాబాదులోని ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఈ క్రింది పేర్కొనిన కార్యక్రమాన్ని అనుసరించి నిర్వహించబడుతాయి.

1. సోమవారం 2-4-62	ఉ. 10 గం. నుంచి మ. 1 గం. వరకు	మెటీరియా మెడికా	ఉస్మానియా మెడికల్ కాలేజీ, హైదరాబాద్
2. మంగళవారం 3-4-62	ఉ. 10 గం నుంచి మ 1 గం. వరకు	మైనర్ సర్జరీ, ఫస్ట్‌ఎయిడ్	"
3. బుధవారం 4-4-62	ఉ. 10 గం నుంచి	ప్రాక్టికల్ పరీక్షలు	"

పై పరీక్షలకు హాజరు కాదలచిన అభ్యర్థులు 15-3-62 లోగా చేరేటట్లు తమ దరఖాస్తులను "చైర్మన్, బోర్డు ఆఫ్ ఎగ్జామినర్స్ ఫార్ కంపౌండర్స్ (తెలంగాణా రీజియన్) మెడికల్ డైరెక్టొరేట్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్"కు పంపవలసి ఉంటుంది.

(సం.) డాక్టర్ కె. యస్. రాజు చైర్మన్,
బోర్డ్ ఆఫ్ ఎగ్జామినర్స్ ఫార్ కంపౌండర్స్,
ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు.





మంచి రుచికి, నునాసనకు
లంసా
చాకొలేట్ టీని
లాసా
స్పెషల్ టీని
ఎల్లవ్వుడు
ఉపయోగించండి
చైనా నీలగిరి టీ
ఎంపోరియం
మొజంజాహీమార్కెట్
హైదరాబాద్



Printed by K R. Pattabhiram, B.A. for the Proprietors at the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad Managing Editor & Publisher: K. R. Nandagopal, L M E E. Editor: Gora Sastri.